RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 247 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ శుక్రవారం, ఆగష్టు 29, 2025 పేజీలు : 8 వెల: 3 రూ.

Volume: 03 Issue :247 Rangareddy Editor: Ganji Venkatesh Thursday, August 29, 2025 Pages:8 Price: 3/-

## ఇద్దరకి కారుణ్య నియామకాలు

### పత్రాలు అందించిన మంత్రి పొంగులేటి





హైదరాబాద్,ఆగస్ట్28(పద్మక్రాంతి):

సమాచార పౌర సంబంధాల శాఖలో కారుణ్య నియామకాల క్రింద ఇద్దరికీ జూనియర్ అసిస్టెంట్ గా నియమక పత్రాలను రాష్ట్ర రెవిన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందచేశారు. టి.రోహన్ కుమార్ కు రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో పోస్టింగ్ ఇచ్చారు. అదే విధంగా కుమారి ఎస్.ప్రియాంక కు జూనియర్ అసిస్టెంట్ గా పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇద్దరికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం సచివాలయంలో కారుణ్య నియామకాల పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్.ప్రియాంక పాల్గొన్నారు.

## గోదావరి జలాల తరలింపులో

# శ్రీపాద కీలకం



- మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీరు నిల్వ అసాధ్యం
- ఈ మూడింట్లో నిర్మాణ,నిర్వహణ లోపాలు ఉన్నాయి
- కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా అదే
- అల్లుడు స్వాతిముత్యం..మామ ఆణిముత్యం అంటూ సెటైర్లు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం రేవంత్ ఏరియల్ సర్వే

పెద్దపల్లి,ఆగస్టు 28(పద్మక్రాంతి):

గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి వరదప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు.

అనంతరం శ్రీపాద ఎల్లంల్లిని పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా

## వరద బాధితులను ఆదుకుంటాం

- పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం
- కేంద్రం నుంచి తక్షణ సాయం పొందేలా చర్యలు
- వరద నష్టంపై వెంటనే నివేదికలు రూపొందించాలి
- ఏరియల్ సర్వే అనంతనంరం మెదక్‌లో సమీక్షించిన సిఎం రేవంత్

మెదక్,ఆగస్ట్28(పద్మక్రాంతి):




వరదల్లో చిక్కుకొని మృతిచెందిన బాధిత కుటుంబాలకు, పంట నష్టపోయిన రైతులకు సహాయం చేసేందుకు

## ప్రతి జంటా ముగ్గురు పిల్లలను కనాలి




- జనాభా తగ్గకుండా కాపాడుకోవాలి
- ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్

న్యూఢిల్లీ,ఆగస్ట్28(పద్మక్రాంతి):

ప్రతి భారతీయ జంటకు ముగ్గురు పిల్లలు ఉండాలని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ప్రతి మహిళకు 2.1 మంది పిల్లలు అనే ప్రత్యామ్నాయ జనన రేటును ఆయన వెల్లడించారు. గురువారం ఆయన ఢిల్లీలో విలేకరుల సమావేశంలో జనాభా అంశంపై మాట్లాడారు. మూడు కంటే తక్కువ జనన రేటు ఉన్న సమాజాలు నెమ్మదిగా అంతరించిపోతున్నాయని నిపుణులు చెబుతున్నారని భగవత్ అన్నారు. కావున, మూడు కంటే ఎక్కువ జనన రేటును కొనసాగించాలని, ఇది అన్ని దేశాలలో జరుగుతోందని మోహన్ భగవత్ అన్నారు. సరైన వయస్సులో వివాహం చేసుకుని, ముగ్గురు పిల్లలను కనడం వల్ల తల్లిదండ్రులు, పిల్లలు ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు చెబుతున్నారు. ముగ్గురు తోబుట్టువులు ఉన్న ఇళ్లలోని పిల్లలు చక్కని నడవడిక నేర్చుకుంటారు. భవిష్యత్తులో వారి కుటుంబ జీవితంలో ఎటువంటి ఆటంకాలు ఉండవు. వైద్యులు చెప్పింది ఇదే... మన దేశ జనాభా 2.1 జనన రేటును సిఫార్సు చేస్తోంది. ప్రతి భారతీయ జంట, దేశ ప్రయోజనాల దృష్ట్యా ముగ్గురు పిల్లలను కనడానికి ప్రయత్నించాలని అయితే, దీనిలో ఒక ఆందోళనకరమైన అంశం ఉంది. జనాభా ఒక వరం కావచ్చు లేదా భారం కూడా కావచ్చు. అందరికీ ఆహారం పెట్టాలి. అందుకే జనాభా విధానం ఉంది. కావున, జనాభా నియంత్రణలో ఉండేలా చూసుకోవడానికి అదే సమయంలో తగినంతగా ఉండేలా చూసుకోవడానికి ప్రతి కుటుంబానికి ముగ్గురు పిల్లలు ఉండాలి. కానీ అంతకంటే ఎక్కువ మంది ఉండకూడదు. వారి పెంపకం సరిగ్గా ఉండేలా చూసుకోవడానికి ఇది అందరూ అంగీకరించాల్సిన విషయం అని అన్నారు.

## క్రీడా ప్రపంచానికి హైదరాబాద్

# వేదికగా మారాలి




- జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో తెలంగాణ నిలవాలి
- క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో మనవైపే చూడాలి
- గ్రామస్థాయి నుంచి క్రీడాకారులకు తర్ఫీదు
- అన్ని రకాల వసతులు, బడ్జెట్ కేటాయింపులకు సిద్ధం
- తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశంలో సిఎం రేవంత్

హైదరాబాద్,ఆగస్ట్28(పద్మక్రాంతి):



క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ దికగా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తెలంగాణకు ఐటీ- సంస్కృతి ఉందని... రాష్ట్రంలోని ప్రతి కుటుంబం తమపిల్లలు ఐటీ- రంగంలో ఉండాలని కోరుకుంటున్నారని... అలానే క్రీడా సంస్కృతి రావాలని తాను అభిలషిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఖేలో ఇండియా, కామన్ వెల్త్, ఒలింపిక్స్ ఇలా ఏ పోటీలు నిర్వహించినా వాటిలో తెలంగాణకు అవకాశంకల్పించాలని తెలంగాణ స్పోర్ట్స్ హబ్ తీర్మానం చేసింది. రాష్ట్రంలో స్టేడియాల నిర్వహణ, వసతులు మెరుగుపర్చడం, కోచ్‌లు, -ట్రైనర్‌లకుశిక్షణ, క్రీడా పాలసీలో వివిధ అంశాలపై ప్రణాళికరూపకల్పన, అమలుకు సబ్‌మిటీల ఏర్పాటుకు బోర్డు తీర్మానాలు చేసింది. తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశం హైదరాబాద్‌లో గురువారం జరిగింది. సమావేశంలోముఖ్యమంత్రి రేవంత రెడ్డి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో ప్రతిఒక్కరూ హైదరాబాద్ గురించి మాట్లాడుకోవాలనేదే తన లక్ష్యమన్నారు. క్రీడా రంగం ప్రోత్సాహానికి గానూ గతంతో పోల్చితే 16రెట్లు-బడ్జెట్ పెంచామని సీఎం వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు- ప్రభుత్వ ఉ

## సహాయకచర్యలకు

# హెలికాప్టర్లు

### ఆర్మీ హెలికాప్టర్లు పంపాలను బండి ఆదేశం



కరీంనగర్,ఆగస్ట్28(పద్మక్రాంతి):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురు-స్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాల కారణంగా లోతట్టు-ప్రాంతాల ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు.

ఈ నేపథ్యంలో వరదల్లో ఉన్నవారిని రక్షించడానికి రాష్ట్రానికి మూడు ఆర్మీ హెలికాప్టర్లు రావాల్సి ఉంది. హెలికాప్టర్లు ఎంతకు రాకపోయే సరికి రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. హెలికాప్టర్లను సిద్ధం చేసినట్లు- కేంద్ర రక్షణ శాఖ అధికారులు చెప్పారని తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో బాధిత ప్రాంతాలకు చాపర్లు రావడంలో ఆలస్య మవుతోందని వివరించారు. ప్రత్యామ్నాయ స్టేషన్ల నుంచి



### మెదక్ జిల్లాలో బిఆర్‌ఎస్ నేతల పర్యటన

- వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు పరామర్శ
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

మెదక్,ఆగస్ట్28(పద్మక్రాంతి):

ఒకవైపు ప్రజల ప్రాణాలు పోతుంటే, రేవంత్ రెడ్డి ఏమో మూసీ సుందరీకరణ, ఒలింపిక్స్ ఆటల పోటీల మీద రివ్యూలు చేస్తున్నడని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. ఒక మంత్రి హెలికాప్టర్‌ను అత్యవసర పరిస్థితుల్లోనే వాడాలని అంటున్నాడు.. వాళ్లేమో పెళ్ళికి, బీహార్‌లో రాజకీయాలకు వాడుతారని దుయ్యబట్టారు. మెదక్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో హరీశ్ రావు నేతృత్వంలోని బీఆర్‌ఎస్ బృందం పర్యటించింది. రాజీపేట గ్రామంలో వరదలో చిక్కుకొని చనిపోయిన సత్యం కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం



## కామారెడ్డి వరద ప్రాంతాల్లో మంత్రి సీతక్క పర్యటన

- స్థానిక ప్రజలతో మాట్లాడి పరిస్థితి సమిక్ష
- బాధితులకు తక్షణ సాయం అందించాలని ఆదేశం

కామారెడ్డి,ఆగస్ట్28(పద్మక్రాంతి):

వరద జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో ఉండి ప్రతి కుటుంబానికి అవసం-మైన సాయం అందించాలన్నారు. ఈ పర్యటనలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. వరుసగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా ముంపునకు గురైన కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీని మంత్రి స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో రవాణా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. ప్రభుత్వం, అధికారుల అప్రమత్తత వల్ల ప్రాణనష్టాన్ని నివారించగలిగామని, వరద ముంపులో చిక్కుకున్న



## సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో

# కెటిఆర్ పర్యటన

- వరదనష్టంపై ఆరా తీసిన బిఆర్‌ఎస్ నేత
- రేవంత్ నీరో చక్రవర్తి అంటూ విమర్శలు

సిరిసిల్ల,ఆగస్టు 28(పద్మక్రాంతి):



భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇంత అవస్థలు పడుతుంటే సిఎం రేవంత్ రెడ్డికి పట్టింపులేనట్లుగా ఉందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. దోమకొండ చెరువు తెగిపోయి కామారెడ్డి రాకపోకలు నిలిచిపోయాయని అన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ సిరిసిల్లలో మీడియాతో మాట్లాడుతూ.. రోమ్ నగరం తగలపడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లుగా ఉందని, వరదలు ముంచెత్తుతుంటే మూసీ సుందరీకరణ గురించి, ఒలింపిక్స్ క్రీడల గురించి సమిక్ష చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో ఖమ్మంలో వరదలు వస్తే కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని, రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పనిచేయక పోయినా.. అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని కెటిఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదలు ముంచెత్తుతుంటే.. మూసీ సుందరీకరణపై సమిక్షనా.. అంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. సిరిసిల్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం కేటీ-ఆర్ మీడియాతో మాట్లాడారు. రాబోయే నాలుగు రోజుల పాటు- వర్షాలు

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# కేసుల విచారణ..తీర్పుల్లోనూ గడువు విధించాలి !

మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయాకరణ జరగాల్సి ఉంది. కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి. రాజకీయ నాయకుల నేరాలకు సంబంధించి ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ప్రవేశ పెట్టిన దరిమిలా అనేక అంశాలపై చర్చించాలి. అలాగే గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లుల ఆమోదంలో కాల పరిమితి విధించిన సుప్రీం కోర్టు, తన విషయంలోనూ పరిమితి విధించుకోవాలి. ఏళ్ల తరబడి కేసులు నడవడం, తీర్పులు వచ్చే సరికి కొందరు మరణించడం జరుగుతోంది. ఒక్కో కేసు పరిమిత కాలంలో ముగించేలా సంస్కరణలు రావాలి. ఏ కేసయినా ఏడాదికి మించకుండా చూడాలి. సిబిఐ, ఇడి దాడుల కేసుల్లో కూడా సత్వర విచారణ జరగడం లేదు. ఎపికి సంబంధించి వివేకా హత్య కేసు ఆరేడేళ్లుగా ఎటూ తేలలేదు. సిబిఐ విచారణ జరిపినా దోషులు ఎవ్వరన్నది తేల్చలేదు. ఇకపోతే జగన్ ఐదేళ్లు బెయిల్ మీద ఉంటూ పాలన చేశారు. అనేక కేసులు ఇంకా కొలిక్కి రాలేదు. కెసిఆర్ అవినీతిపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఎలూ తేల్చలేదు. సత్వరంగా కేసులను విచారించి దోషులకు కేసు పడేలా చేయాలి. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేసులో పరస్పర విరుద్ధ తీర్పులు ఇవ్వడమే గాకుండా 17 ఏళ్లుగా కోర్టులో నానింది. రాజకీయ నాయకుల కేసుల విషయంలో మరీ త్వరగా తీర్పులు రావాలి.ఎందుకంటే పెరుగుతున్న నేరాలు, కొత్తకొత్త మోసాలు, ఐటి మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాల ను మార్పు చేసుకోవాల్సి ఉంది. హత్యాచారం ఘటనలు మళ్లీ మ్లీ జరుగుతూనే ఉన్నాయి. అత్యాచారాలపై ప్రజల్లో భయం లేకుండా పోతున్నది. లిక్కర్ కేసులో సత్వర విచారణ సాగడం లేదు. నేతల అవినీతిపైనా విచారణ సాగడం లేదు. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏంచేస్తే సత్వర న్యాయం అందుతుందో ఆలోచించాలి. అవసరమైతే మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలి. ప్రతిపేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా నట్టబద్ధం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండింగ్ కేసులు సమస్యగా మారాయని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజలకు న్యాయం జరిగిందన్న భావన కలగించాలి. రాజకీయ నాయకుల కేసుల విషయంలో త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందాలన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరిగిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందుకంటే కోర్టులకు వెళితే తేలేదేమీ లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకుతూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ నిర్ణీత కాలవ్య వధిలో కోర్టుల్లో కేసులు తేలడంలేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం లేదు.అంబేద్కర్ మహాశయుడి ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. సామాన్యులకు న్యాయం అందకుండా పోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడడం లేదు. నేటికీ ఎందరో చేయని నేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసునైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి. తెలంగాణలో పలువురు ఎమ్మెల్యేలపై అనర్హత కేసును మూడు నెలల్లో తేల్చాలని సుప్రీం ఆదేశించింది. నిజానికి ఎన్నికలయిన ఓ నెలరోజుల్లోగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఏవైనా కేసులు ఉంటే తేల్చేయాలి. ఏళ్లతరబడి కేసునలు నాన్చేయడం వల్ల ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోతోంది. చిట్టచివరకు ఎన్నికల ముందు తీర్పులు వ్యతిరేకంగా వచ్చినా చేయగలిగేది ఏమీ లేదు. కనుక వీటిపైనా దృష్టి సారించాల్సి ఉంది. న్యాయవ్యవస్థలో సమూల మార్పులు జరగాలని గుర్తు చేసుకోవాలి. ప్రధానంగా స్థానిక భాషల్లో కోర్టు కార్యకలాలపాలు సాగాలి. కోర్టుల్లో న్యాయ చర్చలను స్థానిక భాషల్లో చర్చించేలా చట్టం చేసుకోవాలి. గతంలో ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పుడీ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అర్థంకాని భాషలో కాకుండా ప్రజలకు అర్థం అయ్యే భాషలో న్యాయచర్చలు సాగాలి. కోర్టుతీర్పులు స్థానిక భాషల్లో విడుదల చేయాలి. పాలకులు పేదలకు న్యాయన్ని చేరువ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి. అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని చెబుతున్న ప్రధాని మోడీ ఈ న్యాయవ్యవస్థలో ఉన్న లోటుపాట్లను గుర్తించి తక్షణ చర్యలకు పూనుకోవాలి. పార్లమెంట్ వేదికగా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. వివేకానందరెడ్డి హ్యతకేసు, కోడికత్తి కేసులు తీసుకుంటే ఎంతలా జాప్యం జరుగుతుందో చూడవచ్చు. పోలీసుల విచారణలో జాప్యం.. కోర్టుల్లో జాప్యం వంటివన్నీ పోవాలి. కేసు తీవ్రతను బట్టి సత్వర విచారణ, తీర్పులు రావాలి. ఇందుకు అవసరమైతే.. మనదేశం వేల ఏళ్లుగా అనుసరించిన రాజ్యాంగ వ్యవస్థలను, న్యాయవ్యవస్థలను, ఇతర దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలి. నిజానికి కోర్టులు, రాజ్యాంగం పట్ల ప్రజలకు సరైన అవగాహన లేదు. ప్రజలను కోర్టులకు చేరువ చేయడం రాజ్యాంగ విధి కావాలి. రాజ్యాంగం అంటే పాలకులకు సంబంధించిన వ్యవహారంగా ఉండరాదు. న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు, విశ్వాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించాలి. లోకల్ కోర్టులను పెంచి సత్వర న్యాయం కలిగించాలి. మన న్యాయవ్యవస్థ, ప్రొసీడింగ్స్ ఇంకా ఆంగ్లేయులనాటి విధానాలనే అవలంబిస్తోందన్న ఆరోపణల నుంచి బయటపడి పటిష్టమైన న్యాయ చట్టాలను రూపొందిం చాలి. దీనిని ప్రాతిపదికగా తీసుకుని మన పాలకులు న్యాయవ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. సత్వర న్యాం అందడం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. ఎలాంటి కేసయినా ఓ యేడాదిలోగా ముగిస్తే మంచిదన్న భావనలో విచారణలు సాగాలి.

# భారీ వర్షాలతో ప్రాణనష్టం జరక్కుండా చర్యలు

- మెదక్,కామారెడ్డిల్లో వదరల పరిస్థితిపై ఆరా
- అధికారులతో మంత్రుల వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్,ఆగస్టు 28(పద్మక్రాంతి):

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా తగు చర్యలు చేపడుతున్నట్టు- రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబులు స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ వర్షాల పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు ఆదేశాలను జారీ చేస్తున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పరిస్థితులను సమీక్షించారు. ఈ -టె-లికాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత రాత్రి నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున మెదక్, కామారెడ్డి, నిర్మల్, సిరిసిల్ల జిల్లాలకు అదనంగా ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశించారు. అదేవిధంగా సహాయ పునరావాస చర్యలను చేపట్టేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఇప్పటికే జిల్లా కలెక్టర్ల వద్ద విపత్తుల నిర్వహణకు సంబంధించిన నిధులు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే మరిన్ని నిధులను కేటాయించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో పోచారం ప్రాజెక్టు డ్యాం పై నుండి నీరు ప్రవహిస్తుందని, ఈ విషయంలో నదికి సమాంతరంగా ఉన్న కాలువకు గండి కొట్టి నీటిని విడుదల చేసి తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఏవైతే ప్రాజెక్టులు చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయో ఆయా పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్లు, ఇతర సీనియర్ ఇంజనీర్లు సంబంధిత ప్రాజెక్టుల నీటి వనరుల చెంతనే ఉండి పరిస్థితులను సమీక్షించాలని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి ఏవిధమైన సహకారం కావాలంటే, అందిస్తామని జిల్లా కలెక్టర్లకు తెలిపారు. ఏదైనా ప్రా-జెక్టు, చెరువులు మత్తడి పోస్తే వెంటనే తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని , సంబంధిత శాఖల సీనియర్ ఇంజనీర్లు, జిల్లా ఉన్నతాధికారులు ఆయా ప్రాజెక్టుల స్థలాలలో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలవకుండా చర్యలు చేపట్టాలని, ముంపుకు గురైన బస్తీలు గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఆహారం మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని. అన్నారు ముఖ్యంగా పోలీస్ శాఖ ద్వారా ఈ ఆహారం, మంచినీటిని అందించాలన్నారు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాలలో సహా-యకురావాస చర్యలను పర్యవేక్షించడానికి, ఇతర సురక్షిత పనులను చేపట్టడానికి సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తున్నట్టు- తెలిపారు. అదేవిధంగా, సచివాలయంలో 24గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్టు చెపా-ఏరు. భారీ వర్షాలు కురుస్తున్న ప్రస్తుత సమయంలో ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కల్గకుండ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా తమకు అండగా ఉంటుందని విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. మెదక్ కామారెడ్డి నిర్మల్ జిల్లాలకు అదనంగా ఎస్ డి ఆర్ ఎఫ్ బలగాలను పంపిస్తున్నామని, ఇప్పటికే నిర్మల్ కామారెడ్డి జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు కూడా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటు-న్నాయని సీఎస్ తెలిపారు. వాతావరణ పరిస్థితులను బట్టి వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకుగాను ప్రత్యేకంగా హెలికాప్టర్లను కూడా పంపించేందుకు చర్యలు చేపట్టామని సిఎస్ వివరించారు. ఈ టెలికాన్ఫెన్స్ లో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ, పోలీస్ శాఖ అడిషనల్ డీజీ మహేష్ భగవత్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తం

- పాడుబడ్డ ఇళ్లల్లో ప్రజలను ఖాళీ చేయించాలి
- విద్యుత్ ప్రమాదాలు జరక్కుండా చర్యలు
- వాగులు, కాజ్‌వేల వద్ద రాకపోకల పరిశీలన
- తక్షణ చర్యలకు సిఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్,ఆగస్టు 28(పద్మక్రాంతి):

హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వినాయక మండపాల సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లతో భక్తులకు ప్రమాదం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్ కో సిబ్బందిని ఆదేశించారు.



హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, పోలీసు సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం పేర్కొన్నారు. నదులు, వాగులపై ఉన్న లోతట్టు- కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలు ఉంటే అక్కడ రాకపోకలు నిషేధించాలని సీఎం ఆదేశించారు. చెరువులు, కుంటలకు గండి పడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర పాలక, పురపాలక, గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిల్వ నీటిని తొలగించడంతో పాటు- ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆసుపత్రుల్లో సరిపడా మందులు అందుబాటు-లో ఉంచుకోవడంతో పాటు- అవ-సరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు- చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్న కామారెడ్డి, మెదక్ జిల్లాల కలెక్టర్లను అలర్ట్ చేసిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి. వెంటనే అక్కడ అవసరమైన సహా-యక చర్యలు చేపట్టాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు అన్ని విభాగాల అధికారులు సిద్ధంగా ఉండాలని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సాయం తీసుకోవాలని సీఎస్‌కు ఆదేశాలు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వినాయకచవితి





- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రేవంత్ దంపతులు

హైదరాబాద్,ఆగస్టు 28(పద్మక్రాంతి):

వినాయక చవితి పర్వదినం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. వర్షాల కారణంగా మంటపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయినా ప్రజలు ఉత్సాహంగా పూజల్లో పాల్గొన్నారు. ఎక్కడ చూసినా సందడి కనిపించింది. ఈ సందర్భంగా... జూబ్లీహిల్స్ నివాసంలో కుటుంబ సమేతంగా గణపతి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశా-రు.

వినాయక చవితి సందర్భంగా సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు పూజలు నిర్వహించారు.. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ, విఘ్నేశ్వరునీ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండేలా చూడాలని ప్రార్థించనన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ మట్టి గణపతులను పూజించాలని సూచించారు. క్ష తో తరుచేసిన విగ్రహాల వలన చెరువులు, జల వనరులు కలుషితం అవుతాయని, వాటిని కాపాడేందుకు మట్టి వినాయకులను నిమజ్జనం చేయాలి అని ఆయన సూచించారు. పది రోజుల పాటు- జరిగే ఈ ఉత్సవాలలో అందరు భక్తి శ్రద్ధలతో పాల్గొని ఘణంగా జరుపుకోవలని ఆయన కోరారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# సహాయకచర్యలకు హెలికాప్టర్లు




చాపర్లను రప్పించేందుకు చర్యలు చేపడుతు న్నట్లు పేర్కొన్నారు. నాందెడ్, బీదర్ స్టేషన్ల నుంచి చాపర్లను పంపేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు బండి సంజయ్ స్పష్టం చేశారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పీ, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలించే పక్రియను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తీసుకుని చర్యలు చేపట్టాలన్నారు. సహాయక చర్యలకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ టీ-ంలు నిమగ్నమయ్యాయని ఆయన చెప్పుకొచ్చారు. వీలైనంత తొందరగా చాపర్లను పంపాలని కేంద్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కోరారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముప్పు ప్రాంతాల వారిని అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఎదురైతే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని బండి సంజయ్ సూచిస్తున్నారు. తెలంగాణకు ఆర్మీ హెలికాప్టర్ల రాక ఆలస్యంపై రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోన్ చేశారు. తెలంగాణకు మూడు హెలికాప్టర్లను రెడీగా ఉంచామని కేంద్ర రక్షణ శాఖ అధికారులు తెలియజేశారు. ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం అనుకూలించక పోవడంతో బాధిత ప్రాంతాలకు చాపర్ల రాక ఆలస్యమవుతోందని అధికారులు వివరించారు.

ప్రత్యామ్నాయ స్టేషన్ల నుండి చాపర్లను రప్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. నాందేడ్, బీదర్ స్టేషన్ల నుండి చాపర్లను పంపేందుకు ప్రయత్నిస్తున్నామని చెపా-ఎరు. భారీ వర్షాలతో ఎస్సారెస్పీ, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని బండి సంజయ్ చెప్పారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలించే పక్రియను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తీసుకునే చర్యలకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు

# క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదికగా మారాలి




నిపుణులు, నిర్వహణ అవసం-మైనందునే బోర్డులో ప్రముఖ కార్పొరేట్లు-, క్రీడాకారులు, క్రీడా నిర్వాహకులకు చోటు-కల్పించామని సీఎం తెలిపారు. ఇప్పటివరకు ఉన్న క్రీడా పోటీల విధానాన్ని మార్చుతూ గ్రామ, మండల, శాసనసభ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. శా-సనసభనియోజకవర్గ స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్ల మధ్య పార్లమెంట్ నియోజకవర్గ సా-యి పోటీలు నిర్వహించి అంతిమంగా రాష్ట్ర స్థాయి

ద్యోగాలు కల్పించామని సీఎం తెలిపారు. క్రీడా రంగం ప్రాధాన్యతను పెంచేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు-చేశామన్నారు. హైదరాబాద్‌తో పాటు-తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్టేడియాలు, అధునాతనపరికరాలు అందుబాటులో ఉన్నా ఆశించిన స్థాయిలో ఫలితాలులేవని, వాటిని సమగ్రంగా సద్వినియోగం చేసుకోవడం తో పాటు క్రీడా రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు బోర్డు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం కోరారు. క్రీడా రంగం అభివృద్ధికి నిధులు,

పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయి జట్లను ఎంపిక చేస్తామన్నారు.. క్రీడా సామగ్రిపై ఉన్న పన్నుల తగ్గింపునకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామని... తమ స్థాయిలో అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలోఫిజియోథెరపీ, ఇతర క్రీడా సంబంధిత కోర్సులు ప్రవేశపెడతామని బోర్డు సభ్యులకు తెలియజేశారు. స్టేడియాలు పెద్ద సంఖ్యలో ఉన్నా తగిన సంఖ్యలో కోచ్‌లు లేరని, ఉన్న కోచ్‌లకుఅంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకుతగినట్లు శిక్షణ ఇప్పించాల్సి ఉందన్నారు. రానున్న మూడేళ్లలో మనం సాధించాల్సిన లక్ష్యాలపై బోర్డు తగిన కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు.

ఇండియా క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ మాట్లాడుతూ తొలుత క్రీడా సంస్కృతిని పెంపొందిం చాలని... ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలోపాల్గొనేలా చూస్తే ఫలితాలు వాటంతటవే వస్తాయని అభిప్రాయపడ్డారు. హర్యానాలో కుస్తీతో ప్రతిక్రీడకుపల్లెల్లో చోటు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రముఖ షూటర్ అభినవ్ భింద్రా మాట్లాడుతూ ప్రతిపాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు, వ్యాయామ సంచాలకుడు ఉండేలా చూడాలన్నారు. ఆధాని ఫౌండేషన్ శతాధానీ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని... వ్యాయామ అక్షరాస్యత పై అవగాహన పెంపొందించాల్సి ఉందన్నారు. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి క్రీడా పోటీలు దశలవారీగా ఉండాలని.. అప్పుడు మెరుగైన క్రీడాకారుల ఎంపిక సాధ్యమవుతుందన్నారు. హబ్ కో ఛైర్‌పర్సన్ ఉపాసన కొణిదెల మాట్లాడుతూ ఫిజియోథెరపిస్టు కోర్సులను క్రీడా యూనివర్సిటీలోప్రారంభించాలని కోరారు. అలాగే స్పోర్ట్స్ సామగ్రిపై పన్నుల భారం భారీగా ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

హబ్ ఛైర్‌పర్సన్ డాక్టర్ సంజీవ్ గోయెంకా మాట్లాడుతూ ప్రపంచ ప్రముఖ కంపెనీల సీఈవోలు ఈ ప్రాంతం నుంచే ఉన్నందున వారి సేవలను క్రీడాభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు. విశ్వ సముద్రఫౌండేషన్ చింతా శశిధర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వారికి అవసరమైనసామగ్రిని పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచితే మరింత మెరుగైన ఫలితాలువస్తాయన్నారు. క్రీడా నిర్వాహకులు బియ్యాల పాపారావు మాట్లాడుతూ ఐఐటీ- ప్రొఫెసర్లు మాదిరి స్పోర్ట్స్ యూనివర్సిటీలో కోచ్‌లు ఉండాలన్నారు. ఫుట్ బాల్ టీ-మ్ మాజీ కెప్టెన్ బైచుంగ్ భాటియా మాట్లాడుతూ గ్రామ స్థాయిలో స్టేడియాలు, క్రీడా సామగ్రి అందుబాటు-లో ఉండే క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. ఇంగ్లాండ్‌లో ప్రతిఆటకు లీగ్స్ ఉంటాయని...అలాగే మన దగ్గర ప్రతిఆటకు లీగ్స్ ఉండాలన్నారు. ప్రముఖ క్రీడాకారుడు రవికాంత్ రెడ్డి మాట్లాడుతూ మనకు ఉన్న స్టేడియాలనుమెరుగ్గావినియోగించుకోవాలని, వాటి నిర్వహణసక్రమంగాచేయాలన్నారు. సమావేశంలో క్రీడా వ్యవహారాల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వప్రత్యేక ముఖ్య కార్యదర్శిజయేశ్రంజన్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- ఛైర్మన్శివసేనా రెడ్డి, ఎండీ సోని బాల దేవి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం

ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ- సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతకుముందు కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్, పెద్దపల్లి జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, మామ అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. నీళ్లు నింపితే గ్రామాలే కొట్టుకపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల ప్రాజెక్ట్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

సిఎం, ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నుంచి కామారెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బయలు దేరారు. కామారెడ్డిలో ముంపు పరిస్థితులను పరిశీలించారు. 3 బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోత క్షేమం కాదని ఎన్డిఎస్ఎ చెప్పిందని, నిర్మాణం, నిర్వహణలో లోపం ఉందని నిపుణుల కమిటీ- చెప్పిందని అన్నారు. నీరు నిల్వ చేశాక మొత్తం కూలిపోతే.. గ్రామాలు కొట్టు-కుపోతాయని, కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# అల్పపీడనంతో అతలాకుతలం

- కామారెడ్డి,మెదక్ జిల్లాల్లో తీరని నష్టం
- రోడ్లు, కల్వర్టులకు గండ్లు..రాకపోకలు అంతరాయం
- నీట మునిగిన దాదపు అన్ని పంటలు
- ఊళ్లన్నీ చెరువుల్లా మారడంతో ప్రజల అవస్థలు
- డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాల అందచేత
- ముమ్మరంగా సహాయక కార్యక్రమాలు

నిజామాబాద్,ఆగస్ట్28(పద్మక్రాంతి):

అల్పపీడనం అతలాకుతలం చేసింది. అల్పపీడన ప్రభావంతో కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు కుంభవృష్టి కురియడంతో భారీ నష్టం జరిగింది. చెరువుల, కాలువులు పొంగిపొర్లాయి. కల్వర్టు, రోడ్లు తెగాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్ జిల్లాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పంట పొలాలు, నివాస ప్రాంతాలు చెరువులను తలపించాయి. దాదాపు పంటలన్నీ దెబ్బతిన్నాయి. కామారెడ్డి - భిక్కనూర్ మార్గంలో రైలు పట్టాల కింద వరద పోటెత్తడంతో భారీ గండిపడింది. దీంతో అధికారులు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో వాగు పొంగడంతో కార్లు వరద ప్రవాహంలో కొట్టు-కుపోయాయి. హౌసింగ్ బోర్డు కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కామారెడ్డి, మెదక్ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. మెదక్, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణశాఖ పేర్కొంది. భారీ వర్షాలు, వరదల ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించ నున్నారు. మరోవైపు భారీ వర్షాల దృష్ట్యా తెలంగాణ వర్సిటీ- పరిధిలో పరీక్షలు వాయిదా పడ్డాయి. శుక్రవారం యథాతథంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు- వీసీ యాదగిరిరావు పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికంగా వరద రావడంతో పోచారం ప్రాజెక్టు కట్ట కోతకు గురి అయింది. బుధవారం రాత్రి వరద నీరు అధికంగా రావడంతో అలుగు సమీపంలో కట్ట కోతకు గురి అయిందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. దానితో ప్రాజెక్టుకు ఎలాంటి ప్రమాదం లేదని నీటిపారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు చెప్పారు. కోతకు గురైన ప్రాంతంలో ఇసుక బస్తాలను వేయిస్తామని పేర్కొన్నారు. దోమకొండ మండలం సంగమేశ్వర్ ఎడ్లకట్ట వాగు సమీపంలో వరదలో చిక్కుకొని కారుతో సహా తండ్రీకొడుకులు వాగులో కొట్టుకుపోయారు. దోమకొండకు చెందిన ఆర్ఎంపీ డాక్టర్ మేక చిన్న హరిశంకర్, ఆయన కుమారుడు మహేశ్ తమ కారులో.. గోడకూలి మృత్యువాత పడ్డ తన మేనల్లుడి అంత్యక్రియల కోసం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కారుపై కూర్చొని సాయం చేయాలంటూ సైగలు, అరుపులు చేశా-రు. ఇది గమనించిన సంగమేశ్వర్ గ్రామస్థులు జేసీబీ సాయంతో కాపాడేందుకు ప్రయత్నించారు. కానీ సాధ్యం కాలేదు. ప్రవాహంలో కొట్టు-కుపోతూ చివరకు చెట్టు-ను పట్టు-కొని అలాగే ఉండిపోయారు. దాదాపు 9 గంటల నరకయాతన అనుభవించిన అనంతరం వరద ఉధృతి తగ్గడంతో వ్యవసాయ భూముల నుంచి పాక్కుంటూ బయటకు వచ్చారు. వారు సురక్షితంగా బయటపడటంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. కామారెడ్డి- ఎల్లారెడ్డి మార్గంలో లక్ష్మాపూర్ గ్రామం వద్ద రోడ్డు కోతకు గురైంది. రాజంపేట మండల కేంద్రంలో వర్షానికి గోడ కూలి యువ వైద్యుడు మృతి చెందాడు. రాజంపేటకు చెందిన వినయ్ (28) గుండారం పల్లె దవాఖానాలో వైద్యుడిగా పని చేస్తున్నారు. భారీ వర్షానికి రాజంపేటలోని దేవుని చెరువు కట్ట తెగి వినయ్ ఇంట్లోకి వరద నీరు చేరింది. నీటిని బయటకు మళ్లించేందుకు గడ్డపారతో గోడకు రంధ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తూ గోడ కూలి మీద పడటంతో వైద్యుడు వినయ్ అక్కడిక్కడే మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రాజంపేట మండలంలోని 3 తండాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. బీబీపేట మండలంలో 9 మంది యువకులు చెరువు కట్టపై ఇరుక్కు పోయారు. కామారెడ్డి జిల్లా తిమ్మారెడ్డిలోని కల్యాణి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగుపై బొగ్గు గుడిసె సమీపంలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్న ఆరుగురు కార్మికులు వరదలో చిక్కుకున్నారు. ఈ వరద కారణంగా కామారెడ్డి- భిక్కనూర్ సమీపంలో రైలు పట్టాల కింద గండిపడింది. దీంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని బుధవారం రాత్రి పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. భారీ వర్షాల నేపథ్యంలో గురువారం ఆదిలాబాద్, నిర్మల్, కుమురం భీం జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. కడెం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి 20వేల క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. సిరిసిల్ల జిల్లా

మొదటి పేజీ తరువాయి ..

## మెదక్ జిల్లాలో బిఆర్ఎస్ నేతల పర్యటన



మీడియాతో మాట్లాడుతూ.. 'మెదక్ జిల్లా రాజీపేట వరదల్లో చిక్కుకొని ఇద్దరు కరెంటు- పోల్ ఎక్కి నాలుగైదు గంటలపాటు- సహాయం కోసం ఎదురు చూశా-రు. జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగానికి సమాచారమిచ్చినా వారు పట్టించుకోలేదు.. మధ్యాహ్నం కరెంట్ పోల్ కూడా కొట్టుకుపోవడంతో వారు చనిపోయారు. హెలికాప్టర్ పంపించి ఉంటే వాళ్లు ప్రాణాలతో దక్కేవారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే. చనిపోయిన రెండు కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థిక సహాయం చేయాలన్నారు. నష్టపోయిన పంట పొలాలకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలి. మెదక్ ముంపు ప్రాంతాలకు ప్రజలు సహాయక చర్యల కోసం ఎదురుచూస్తున్నారు. తాగునీరు లేకపోవడంతో వర్షం నీరు తాగుతున్నారు. ధూప్ సింగ్ తాండా ప్రజలు సహా-యం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని' హరీశ్ రావు డిమాండ్ చేశారు. మెదక్ జిల్లాలో భారీ వర్షాలతో నీట మునిగిన ప్రాంతాల్లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పర్యటించారు. ముంపు గ్రామాల్లో తిరుగుతూ తామున్నామంటూ బాధితులకు భరోసానిచ్చారు. ప్రజలను పరామర్శించారు. బూరుగుపల్లి గ్రామంలో తెగిపోయిన రోడ్డు పరిశీలించిన ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడారు. అక్కడి నుంచి స్థానిక నాయకుల వాహనాలలో రాజాపేటకు బయలుదేరి వెళ్లారు.

## సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో కెటిఆర్ పర్యటన

విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది. ప్రస్తుతం పంట నష్టం ఎంత జరిగింది..? ఆస్తి, ప్రాణ నష్టం ఎంత జరిగింది..? ఎంత మంది విపత-త్తుల్లో ఉన్నారు..? అని చూడడం ముఖ్యమా అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో వరదలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు హెలికాప్టర్‌లను పంపి సామాన్యుల ప్రాణాలను కాపాడడం జరిగింది. ఇవాళ మన రాష్ట్రానికి చెందిన హెలికాప్టర్లు బీహార్ ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నాయి. ఇంకా ఎక్కడెక్కడ్నో తిరుగుతున్నయ్ తప్ప సామాన్యులకు అందుబాటులో లేవు. ఖమ్మంలో వరదలు వస్తే పట్టించున్న నాథుడు లేడు. ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం జిల్లాకు హెలికాప్టర్‌ను పంపలేదు. చివరకు ఇవాళ నర్మాలలో చిక్కుకున్న ఐదుగురిని ఎన్డీఆర్ఎఫ్ హెలికాప్టర్ వచ్చి కాపాడింది. ఒక వ్యక్తి వరదలో కొట్టుకుపోయాడు. కొంత ఆస్తి నష్టం, పంట నష్టం కూడా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోయేది. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఎక్కడైతే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి. ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. కూలిపోయిన ఇండ్లకు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మా నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటిస్తూ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని కేటీ-ఆర్ పేర్కొన్నారు. వరద బాధితులకు ఆహారం, వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేస్తాం. రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నానని కేటీఆర్ తెలిపారు.

## కామారెడ్డి వరద ప్రాంతాల్లో మంత్రి సీతక్క పర్యటన

చాలామందిని రక్షించామనిసీఎం గారు వర్షాలు వరదల మీద వరుస సమీక్షలు నిర్వహిస్తూ మంత్రులను, అధికార యంత్రాంగాన్ని గైడ్ చేస్తున్నారన్నారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా క్లౌడ్ బరస్ట్ జరగటం వల్ల వరద ఉధృతి పెరిగిందని, వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనావేస్తున్నామని బాధితులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటు-ందన్నారు. ప్రభుత్వం వరద బాధితులకు స్థానిక అధికారుల ద్వారా ఆహారాన్ని సరఫరా చేస్తున్నామని ప్రకృతి విపత్తుల సమ-యంలో రాజకీయాలు చేయకుండా ఎవరికి తోచినట్టు-గా వారు బాధితులకు అండగా ఉండాలని, లోతట్టు- ప్రాంతాల ప్రజలు దయచేసి పునరావాస కేంద్రాల్లోకి వెళ్లాలని కోరారు. ఎలాంటి విపత్కాల పరిస్థితులు తలెత్తిన ఎదు-ర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగమంతా సిద్ధంగా ఉందన్నారు.

## వరద బాధితులను ఆదుకుంటాం

కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. పరిహారానికి సంబంధించి పూర్తి నివేదికలను సిద్ధం చేయాలని ఫోన్‌లో చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చారు. వర్షాలు- వరదలపై మెదక్ ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కేంద్రం నుంచి అత్యవసరంగా నిధులు కోరేలా రిపోర్ట్ తయారు చేయాలని జిల్లా అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. వరద తగ్గగానే పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక తయారు చేయాలని ఆజ్ఞాపించారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాలను గుర్తించి, వాటిల్లో ఉన్న విద్యార్థులను వేరే చోటకు మార్చాలని సూచించారు. రామాయంపేట ఎస్సీ మహిళా డిగ్రీ కళాశాలకు పక్కా భవనం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదల్లో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుం దని హామీనిచ్చారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కూడా వరదలపై సమీక్షించారు. కామారెడ్డిలో జరిగింది ప్రకృతి విపత్తని, వర్షాలు తగ్గగానే పంట నష్టాన్ని అంచనా వేసి అందరినీ ఆందుకుంటామని అన్నారు. నష్టంపై సీఎంకు నివేదిక ఇస్తామని, కేంద్రం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెండు, మూడ్రోజుల్లో రవాణా మెరుగుపరుస్తామని మంత్రి సీతక్క తెలిపారు. కాగా, వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి బృందం పెద్దపల్లి, మెదక్ జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డిలోనూ పర్యటించాల్సి ఉండగా.. చివరి నిమిషంలో పర్యటన రద్దు అయ్యింది.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

# దాతృత్వాన్ని చాటుకున్న శ్రీ సాయి రెసిడెన్సి కాలనీవాసులు

- కాలనీ సభ్యుని వైద్య ఖర్చులకు 21000/-ఆర్థిక సహాయం



**మేడిపల్లి,ఆగస్టు28,పద్మక్రాంతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల శ్రీ సాయి రెసిడెన్సీ కాలనీలో నివసిస్తున్న విజయ్ నాయక్ కుమారుడికి బోన్మారో (బ్లడ్ క్యాన్సర్) అని తెలుసుకున్న కాలనీవాసులు ఆయన చికిత్స కోసం ఆర్థిక సహాయంగా 21000/- రూపాయలు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.ఆనందంలో ఎవరైనా ఉంటారు,ఆపదలో అండగా ఉండి ఆర్థిక సహాయాన్ని అందించిన సాయి రెసిడెన్సి కాలనీవాసులు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్,ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్,నరేందర్ రెడ్డి,డాక్టర్ నర్సింహులు,మహేందర్ రెడ్డి,తిరుపతి రెడ్డి,నరేష్ గౌడ్,లింగం,చంద్రశేఖర్, సంపత్, ప్రమోస్ రెడ్డి, ప్రేంచందర్ రెడ్డి, రమేష్ (రోడ్ నంబర్ 4),బాల్ రెడ్డి(రోడ్ నెంబర్ 11),మనోహర్,సాయికుమార్. రామకృష్ణారెడ్డి,రాజు,తదితరులు పాల్గొని ఆర్థిక సహాయాన్ని అందించారు.

# బోడుప్పల్ రోడ్డు విస్తరణ కోసం విద్యుత్ స్తంభాలు మార్చండి

- టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీని కలిసిన బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్,కొత్త కిషోర్ గౌడ్



**మేడిపల్లి,ఆగస్టు28,పద్మక్రాంతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనుల నేపథ్యంలో విద్యుత్ స్తంభాల మార్పు అంశంపై చర్యలు తీసుకోవాలని టీజీఎస్పీడీసీఎల్ సిఎండి ముషార్రఫ్ అలీని బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి మింట్ కాంపౌండ్‌లోని కార్యాలయంలో కలసి విజ్ఞప్తి చేశారు.సీఎండీ ముషార్రఫ్ అలీ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చోట స్తంభాల పునర్వ్యవస్థీకరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ చర్యల ద్వారా రాబోయే రోజుల్లో బోడుప్పల్ నివాసులకు ప్రయాణ సౌకర్యం పెరగడం,ట్రాఫిక్ సమస్యలు తగ్గడం జరుగుతుందని మాజీ మేయర్ అజయ్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉప్పల ట్రస్ట్ సహకారంతో
# రెండు ఇండ్లకు స్లాబ్ నిర్మాణం

- నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్

**పద్మక్రాంతి, ఆగస్ట్28,(కల్వకుర్తి ప్రతినిధి):**



కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ కి చెందిన రెండు నిరుపేద వైశ్య కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో పూర్తిస్థాయి ఇండ్లను నిర్మించడంలో భాగంగా రెండు ఇండ్లుకు స్లాపు వేయించారు.ఈ సందర్భంగా ఇంటి నిర్మాణస్తులు కల్వకుర్తి పట్టణానికి చెందిన వసంత స్వామి గుప్తా.మరియు వేముల పార్వతమ్మ. వారు ఉప్పల వెంకటేష్ కి రుణపడి ఉంటామని తెలియజేయడం జరిగింది.

# జై హనుమాన్ యూత్ వినాయక చవితి ఉత్సవాలు

**గణనాథుని మొదటి పూజలో పాల్గొన్న దయాకర్ రెడ్డి దంపతులు**





**మేడిపల్లి,ఆగష్టు28,పద్మక్రాంతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బుద్ధానగర్ లో జై హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దాసరి శ్రావణి దయాకర్ రెడ్డి దంపతులు విగ్రహం ఇప్పించి గణనాథునికి భక్తిశ్రద్ధలతో మొదటిరోజు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.అసోసియేషన్ సభ్యులతో వారి కుటుంబ సమేతంగా పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీవాసులతో పాటు ఫ్రెండ్స్ అందరం కలిసి గత కొన్ని సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని గణనాదుని ఆశీస్సులు మాపై ఉన్నాయని అన్నారు.ఇక్కడ ఉత్సవాలు నిర్వహించడానికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సామాజిక తత్వవేత్త శ్రీ నారాయణ గురు 171 జయంతి ఉత్సవాలు






- ప్రజా సంక్షేమ సంఘం,గురు ధర్మ ప్రచారణ సభ ఆధ్వర్యంలో ఉత్సవాలు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న తుంగతుర్తి రవి

**మేడిపల్లి,ఆగస్టు 28 పద్మక్రాంతి:**

పీర్జాదిగూడ మునిసిపల్ కార్పోరేషన్ ప్రజా సంక్షేమ సంఘం,గురు ధర్మ ప్రచారణ సభ, తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వ గురు,సామాజిక తత్వవేత్త శ్రీనారాయణ గురు 171వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పీర్జాదిగూడ మునిసిపల్ కార్పోరేషన్ కాగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస రెడ్డి,మేడిపల్లి మాజీ సర్పంచ్ కూతాడి నరశింహా,నాదం గౌడ్,జైపాల్ రెడ్డి,శారద తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసా-రు.ఈ సందర్భంగా శ్రీ నారాయణ గురు యొక్క జీవిత చరిత్ర, మానవ మునగడకు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తూళ్ళ బిక్షపతి గౌడ్,ప్రధాన కార్యదర్శి ఈద చెన్నయ్య,ఉపాధ్యక్షుడు దొడ్ల భాస్కర్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి మేడబోయిన బాల నరశింహ ముదిరాజ్,కోశాధికారి ఉడుతల బాల కృష్ణ గౌడ్,కార్యవర్గ సభ్యులు,శ్రీ దేవి సింగ్ నాయక్,పుట్టపాక కుమార్ గౌడ్,కల్లేం అశోక్ కుమార్ గౌడ్ సంతోష్ గౌడ్,చేరుకు శివానంద్,పల్లె శరత్,వక్తలు మొహమ్మద్ వహీద్, అఅధ్యక్షులు కుల నిర్మూలనా సంఘం, రాజేశ్ నాయక్, బహుజన నాయకులు పాల్గొన్నారు.

# జంట జలాశయాలకు భారీగా వరద నీరు

- ఉస్మాన్ సాగర్ జలాశయం 8 గేట్ల ఎత్తివేత
- హిమాయత్ సాగర్ 3 గేట్లు తెరిచిన అధికారులు
- మూసి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- బీజేఎంసీ కమిషనర్ బి. శరత్ చంద్ర

**పద్మక్రాంతి ఆగస్టు 28 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

హైదరాబాదు జంట జలాశయాలైన హిమాయత్ సాగర్ ఉస్మాన్ సాగర్ జలాశయాలకు భారీగా వరద నీరు చేరుతుంది. దీంతో అధికారులు ఉస్మాన్ సాగర్ 8 గేట్లు, హిమాయత్ సాగర్ 3 కేట్లను తెరిచి అధికారులు దిగువకు భారీగా నీటిని వదిలారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలకు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో పూర్తిగా నిండుకుండల నిండిపోయాయి.దీంతో జలమండలి అధికారులు గేట్లను తెరిచి దిగువ ప్రాంతం ఈసీ నదిలోకి వదిలారు. ఉస్మాన్ సాగర్ ఫుల్ ట్యాంక్ లెవెల్ 1790 ఫీట్లు కాగా ప్రస్తుతం 1789.85 ఫీట్లకు చేరడంతో అధికారులు ఎనిమిది గేట్ల మూడు ఫీట్ల వరకు తెరిచి దిగువకు నీటిని వదిలారు. 900 క్యూసెక్కుల నీరు ఉస్మాన్ సాగర్ లోకి చేరుతుండగా 2704 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. అదేవిధంగా హిమాయత్ సాగర్ జలాశయం ఫుల్ ట్యాంక్ లెవెల్ 1763.50 కాగా ప్రస్తుతం నీటిమట్టం 1763.25 ఫీట్లకు చేరడంతో రెండు గేట్లను మూడు ఫీట్ల చొప్పున, ఒక గేటు ఒక ఫీట్ చొప్పున 3 గేట్ల నుంచి తెరిచి దిగువకు నీటిని వదులుతున్నారు. 2500 క్యూసెక్కుల నీరు హిమాయత్ సాగర్ జలాశయంలోకి చేరుతుండగా 2300 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు మూడు గేట్ల నుంచి దిగువకు వదిలారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. హిమాయత్ సాగర్ జలాశయాన్ని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి శరత్ చంద్ర, జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ గోవిందరాజు, మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి తో కలిసి సందర్శించారు. అక్కడి పరిస్థితిని సంబంధిత అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.



సందర్భంగా బి శరత్ చంద్ర మాట్లాడుతూ..... ఈసీ నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను తక్షణమే ఇండ్లు ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన అధికారులను ఆదేశించారు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు హిమయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాల గే ట్లు తెరవడంతో ఈసీ , మూసి నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. అందుకు గాను మైక్ ద్వారా పరివాహక ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కలిగిస్తూ ప్రచారం చేశామన్నారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయుటలో భాగంగా ముంపు ప్రాంతాల బాధితులను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు బాధితులను తరలించి వారికి అన్ని వసతులు కల్పిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జులాషాయాల్లోకి వస్తున్న ఇన్ ఫ్లోన్ ఆధారంగా అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలిస్తున్నరన్నారు.ఒకవైపు ఇన్ ఫ్లో పెరుగుతుండటంతో దాని ఆధారంగానే అధికారులు ఎప్పటికప్పుడు ఔట్ ఫ్లో పెంచుతున్నారన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలో నివాసం ఉంటున్న వారందరినీ ఖాళీ చేయించి వారికి అవసరమైన సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ముందుగానే ప్రజల్ని అప్రమత్తం చేసి వారికి కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు.

## మూసీ సుందరీకరణపై ఉన్న చిత్తశుద్ధి
# వరద ప్రభావిత ప్రజలపై లేదు.

- వరద నివారణ చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం.
- నిజాంసాగర్ ను ముందుగానే గేట్లు ఎత్తుంటే బ్యాక్ వాటర్ ఇంతగా రాకుండేవి.
- 24 గంటల నుండి భారీ వర్షాలు కురుస్తున్న నిద్రావ్యవస్థలోనే జిల్లా యంత్రాంగం.
- త్రాగునీరు, ఆహారంను సైతం అందించలేని దౌర్భాగ్య దుస్థితిలో ఉన్న ప్రభుత్వం.
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు.



**పద్మక్రాంతి ఆగస్టు 28, (మెదక్ జిల్లా ప్రతినిధి):**

వరదలో ఆటోలో కొట్టుకుపోయి ఇద్దరు మరణించడం బాధాకరమని గంటల పాటు ఎదురుచూసినా సాయం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు విమర్శించారు. మెదక్ జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఏర్పడిన వరద ప్రభావిత ప్రాంతాలలో హావేళిఘణపురం మండలంలో బూర్గుపల్లి,వాడి రాజపేట్ గ్రామాల్లో ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇద్దరు గల్లంతు అయి ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వరద నివారణ చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వరద నివారణ చర్యలు చేపట్టాక ఇద్దరు యువకులు మరణించడం దురదృష్టకరం. రాజుపేట గ్రామానికి చెందిన సత్యనారాయణ,యాదగౌడ్ ఇద్దరి ఆటోలు మెదక్లో ఉన్న వాళ్ల పిల్లలను తీసుకురావడానికి బయలుదేరారు. మార్గమధ్యలో వరద ఉధృతి ఎక్కువగా కావడంతో వరదలో ఆటో కొట్టుకపోయి ఒక కరెంటు స్తంభానికి ఇద్దరు పట్టుకున్నారు. ఆ కరెంట్ స్తంభం పైనే మూడు నాలుగు గంటల నుండి జిల్లా యంత్రాంగానికి సమాచారం ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. వరద ఉధృతి ఎక్కువ కావడంతో కరెంటు స్తంభం కొట్టుకపోవటంతో వీళ్ళిద్దరూ చనిపోయారన్నారు. ఇలాంటి సమయంలో హెలికాప్టర్ ద్వారా గాని ఎస్డిఆర్. ఫ్ బృందాల ద్వారా వాళ్ళ ప్రాణాలను కాపాడే అవకాశం ఉందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేయలేకపోవుకోవడంతో వాళ్ళు ప్రాణాలు కోల్పోయారు. నిజాంసాగర్ కు వచ్చిన వరద ఉధృతిని గేట్ల ద్వారా ఎత్తి దిగువకు వదిలేస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదు. ఈ బ్యాక్ వాటర్ వలన ఈ గ్రామాలలో పంట నష్టం తీవ్రంగా జరిగింది. వాడి గ్రామం నుండి రాజపేట వరకు మార్గమధ్యలో రోడ్డు ధ్వంసం అయ్యింది,కరెంటు స్తంభాలు విరిగి రోడ్లపై పడ్డాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రివ్యూ పెట్టి పరిస్థితిని కనుక్కోవాల్సింది పోయి మూసినది



సుందరకరణ రివ్యూ పెట్టడంపై మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు అంటే రాష్ట్ర ప్రభుత్వానికి లెక్కలేకుండా పోయిందన్నారు. రెండు రోజులుగా హవెలి ఘనపూర్ మండలంలో ఐదు గ్రామాలకు విద్యుత్ సరఫరా, త్రాగునీటి వసతి కూడా లేదు. ఇలాంటి గ్రామాలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రజలకు తాగడానికి త్రాగునీటిని తినడానికి భోజనం వసతులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇలాంటి పరిస్థితులలో ఒక హెలికాప్టర్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్ర మంత్రులకు ముఖ్యమంత్రులకు బీహార్ ఇతర రాష్ట్రాలు తిరగడానికి హెలికాప్టర్ వస్తుంది కానీ ప్రజల ప్రాణాలు కాపాడడానికి హెలికాప్టర్ రాకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ వరదల్లో నష్టం జరిగిన ప్రతి రైతుకు ఎకరాకు 25000 ఆర్థిక సాయం అందించాలని, వరదలో ఇద్దరు చనిపోయిన సత్యనారాయణ, యాదవ్ గౌడ్ కుటుంబానికి చెరో 25 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దూప్సి సింగ్ తండా ప్రజలు రెండు రోజుల్లో వాటర్ లోనే ఉన్నారని, త్రాగడానికి త్రాగు నీటిని తినడానికి భోజన సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం ద్వారా దొరకని యాదవ్ గౌడ్ శవాన్ని వెతికి వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగించాలని కోరారు. వరదలో కొట్టుకపోయి చనిపోయిన సత్యనారాయణ మృతుదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపి ఆర్థిక సాయం చేశారు. వీరితో పాటు మాజీ సర్పంచ్ చెన్నా గౌడ్, యామి రెడ్డి, సాయ గౌడ్, నాయకులు బిక్షపతి రెడ్డి, హన్మంత్ రెడ్డి, సిద్దిరాంరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, సాప.సాయిలు, శ్రీనివాస్, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగ . నరేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## వాడవాడన కొలువుతీరిన గణనాథుడు...

- అయ్యప్ప కాలనీ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు...



**పద్మక్రాంతి, ఆగస్టు28, (కల్వకుర్తి ప్రతినిధి):**

వినాయక నవరాత్రోవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వంగూరు మండలం లో అయ్యప్ప కాలనీ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం స్వామివారి ఆశీస్సులు తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప కాలనీ వాసులు మాట్లాడుతూ.ఐక్యత భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు ఆయురారోగ్యాలు, సుఖశాంతులను అందించాలని విఘ్నేశుడిని ఆకాంక్షించారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. వంగూరు మండలంలోని పెద్ద సంఖ్య లో మహిళలు యువకులు వివిధ సంఘాల ప్రతినిధులు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు.

## మల్లాపూర్లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న తోటకూర అజయ్ యాదవ్,కొత్త కిషోర్ గౌడ్**

**పాపన్న గౌడ్ స్పూర్తితో బహుజన రాజ్యం స్థాపించాలని పిలుపు**



**మేడిపల్లి,ఆగస్టు 28,పద్మక్రాంతి:**

బహుజన చక్రవర్తి,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కౌండిన్య గౌడ యువజన సంఘం మల్లాపూర్, మీర్పేట్ ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి,ఇతర గౌడ సంఘం నేతలతో కలిసి పాల్గొన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ సాధారణ గౌడ కుటుంబంలో పుట్టి భువనగిరి కోటను స్థావరంగా చేసుకుని అనేకమంది రాజులను,ఓడించి మహా చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని,ఆయన స్పూర్తితో బహుజనులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా గౌడ కులస్తులు పార్టీ లేకతీతంగా ఏకమై తమ హక్కులను సాధిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

## అయోధ్య నగర్ కాలనీలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

- విశిష్ట పూజలు నిర్వహిస్తున్న అయోధ్య నగర్ కల్చరల్ అసోసియేషన్

**మేడిపల్లి,ఆగస్టు 28,పద్మక్రాంతి:**





బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అయోధ్య నగర్ కాలనీలో అయోధ్య నగర్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో కాలనీవాసులు పూజలు నిర్వహిస్తున్నారు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు కాలనీవాసులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నియమ నిబంధనలు పాటించని ఆసుపత్రిలపై చర్యలు తీసుకోవాలి.

**డివైఎఫ్ఐ, కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారికి వినతి.**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 28,(పద్మక్రాంతి ప్రతినిధి):**



కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో, ప్రభుత్వా నియమ నిబంధనలు పాటించకుండా వైద్యం పేరుతో అమాయక ప్రజలను ఆర్థికంగా దోచుకుంటున్నారు అని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్,గోడిసెల కార్తీక్ అన్నారు. కొన్ని ఆసుపత్రిలలో ప్రదర్శించి ధరల పట్టిక లో ఒక ధర ఉంటే అక్కడ సిబ్బంది అధికంగా వసూలు చేస్తున్నారు అన్నారు. సూచనల బోర్డు మీద ఒక డాక్టర్ పేరు ఉంటే లోపల వేరే డాక్టరు వైద్యం చేస్తున్నారు అని అన్నారు. ఆసిఫాబాద్ మరియు కాగజ్నగర్ పట్టణాలలో కొంతమంది నకిలీ సర్టిఫికెట్లతో ఆసుపత్రిలను నిర్వహిస్తున్నారు అన్నారు. ఈ మధ్యకాలంలో కాజ్ నగర్ పట్టణంలో రెండు ప్రైవేట్ హాస్పటల్లో ఘటనలు జరిగిన ఆస్పత్రులపై నామమాత్రపు చర్యలు తీసుకొని వదిలేస్తున్నారు,దీనివల్ల ప్రవేట్ హాస్పిటల్ లో ఆడిందే ఆటగా పాడింది పాటగా కొనసాగుతుంది, కావున జిల్లా ప్రజల ప్రాణాలు దృష్టిలో ఉంచుకొని, అలాంటి ఆసుపత్రిలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు . జిల్లా వైద్య అధికారి సీతారాం సానుకూలంగా స్పందించి త్వరలో ప్రైవేట్ హాస్పిటల్ లో తనిఖీలు చేపడతాము అని అన్నారు. మాకు ఏమైనా లోపాలు ఉన్నట్లు బయటపడితే వెంటనే హాస్పిటల్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అధిక ఫీజులు వసూలు చేసే ఆసుపత్రిలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. అమా-యకమైన పేద ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్ హాస్పిటల్ లలో మెరుగైన వైద్యం అందించేలా చూ-స్తామని జిల్లా వైద్యాధికారి సీతారాం అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ పాల్గొన్నారు.

## వాసవి మా ఇల్లు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోట్ ల పంపిణీ






**పద్మక్రాంతి, ఆగస్ట్ 28, (సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):**

వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోట్ ల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మొత్తం 150 మంది కార్మికులకు రెయిన్ కోట్ లను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కార్మికులకు రెయిన్ కోట్ లను పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. వాసవి మా ఇల్లు సంస్థ వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు వర్షంలో పనిచేస్తున్నారని వారి కోసమే పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వాసవి మా ఇల్లు సంస్థ కార్యదర్శి తోపాజి హరీష్, సభ్యులు మ్యాడం రాధా కిషన్, కొంపల్లి విద్యాసాగర్, జూలకంటి బుచ్చిలింగం, అమేటి కిట్టు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కూన సంతోష్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జార్జి, నాయకులు మహేష్ కుమార్, కిరణ్ గౌడ్, శ్రీహరి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి.**

**కొమరం భీమ్ ఆసిఫాబాద, ఆగస్టు 28,(పద్మక్రాంతి ప్రతినిధి ):**



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రజలు రెండు రోజులపాటు కురుస్తున్న భారీ వర్షాలు దృష్టిలో ఉంచుకొని అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దు, పిల్లలను, వృద్ధులను ఇంట్లోనే సురక్షితంగా ఉంచండి అని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే తెలిపారు. వాగులు, వంకలు, నదులు పొంగి పొర్లుతున్నాయి,వాటిని దాటడానికి ప్రయత్నించవద్దు, లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉండాలని తెలిపారు. తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండండి, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే అధికారులకు సమాచారం ఇవ్వండి,తడి చేతులతో స్విచ్‌లను తాకవద్దు అని తెలిపారు. సురక్షితమైన తాగునీటిని మాత్రమే వాడండి, అవసరమైన ఆహార పదార్థాలను నిల్వ చేసుకోండి అని అన్నారు. ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో, సమస్య ఉంటే 8500844365 కంట్రోల్ రూమ్ కి ఫోన్ ద్వారా సంప్రదించండి, స్థానిక అధికారులను లేదా విపత్తు సహాయక బృందాలను సంప్రదించండి అని తెలిపారు.

అధికారులు జారీ చేసే హెచ్చరికలు, సూచనలను తప్పక పాటించండి అని అన్నారు. అప్రమత్తంగా ఉండి, ఒకరికొకరు సహాయం చేసుకుంటూ ఈ పరిస్థితిని ఎదుర్కొందాం అని అన్నారు.

## భారీ వర్షాలకు కోతకు గురైన బ్రిడ్జ్ పరిశీలన

- మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి.



**పద్మక్రాంతి, ఆగస్టు 28, (మెదక్ జిల్లా ప్రతినిధి):**



గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మెదక్ జిల్లాలో వాగులు వంకలు పొంగిపొరుగుతున్న నేపథ్యంలో గురువారం మెదక్ నుంచి శివాయపల్లి, మక్త భూపతిపూర్, తిమ్మానగర్ వెళ్లే బ్రిడ్జ్ వరద ఉధృతికి కోతకు గురైన బ్రిడ్జి ను మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం హవెలిఘనపూర్ మండలం సర్ధన గ్రామం వరదకు ముప్పు ప్రాంతంగా గుర్తించిన అధికారులు గ్రామ ప్రజలను మెదక్ పట్టణంలోని జికేఆర్ గార్డెన్ లో పునరావాస కేంద్రం తరలించిన వారిని పరామర్శించి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మమ్మల్ని మా గ్రామం నుంచి జికేఆర్ గార్డెన్ కు తీసుకువచ్చారు. కానీ కనీస వసతులు కల్పించలేదు అని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... దంతేపల్లి, కాత్రియ-ల్, కొచ్చేరువు తండా చెరువులు వరద ఉధృత్రికి తెగిపోయి ఆ వరద నీటి ప్రవాహం మెదక్ నుంచి శివాయపల్లి వెళ్లే దారిలో బ్రిడ్జ్ కోతకు గురి కావడంతో రాకపోకలు నిలిచిపోయాయని అన్నారు. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. భారీగా పడుతున్న వర్షాలకు చలికి, వణుకుతున్న ప్రజలకు దుప్పట్లు ఏర్పాటు చేయలేక పోయారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల బాధలు ప్రభుత్వానికి పట్టడం లేదా ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద ఉధృతికి రోడ్లు, కోతకు గురైన రాకపోకలు బంద్ అయిన గ్రామాలకు తాత్కాలిక మ-రమ్మతులు చేపట్టి త్రాగునీటి ఎలక్ట్రిసిటీ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరితో పాటు జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్, నాయకులు కిష్టయ్య,మోహన్, బాలయ్య, సిద్దిరాములు, రాంచంద్రరెడ్డి,సతీష్ రావు, రావి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు భీమరి. కిషోర్, జయరాజ్, ఆర్ కె శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి.

**గుర్రంపోడు:ఆగస్టు 28(పద్మక్రాంతి ప్రతినిధి)**



గుర్రంపోడు మండల కేంద్రంలో గురువారం నాగార్జునసాగర్ శా-సనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ..సర్వాయి పాపన్న తెలంగాణ వీరస్వాతంత్ర్య సమరయోధుడని,ఆయన పోరాటమే నేటి తరానికి స్ఫూర్తి కావాలని పేర్కొన్నారు.అణగారిన వర్గాల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడిన పాపన్నను గుర్తుంచుకోవడం ప్రతి తెలంగాణవాసి కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్,ఎస్సై మధు,మాజీ జెడ్పీ టీసీ గాలి రవికుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్,కుప్ప రాములు గౌడ్,మాజీ ఎంపీపీ చనమల్ల జగదీశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తగుళ్ల సర్వయ్య,జాల చిన్న సత్తయ్య,జాల పెద్ద సత్తయ్య,జాల యాదయ్య,గౌడ సంఘం మండల అధ్యక్షులు అయిత గోని వెంకటేశం గౌడ్, ఉపాధ్యక్షులు లాలయ్య గౌడ్, మండాది సైదులు,ప్రధాన కార్యదర్శి రావుల సైదులు (ఆర్ ఎస్) గౌడ్,పట్టణ అధ్యక్షులు రావుల సైదులు,గాలి కొండలు గౌడ్,పాత్రికేయులు రావుల వెంకట నారాయణ గౌడ్,కుప్ప అమరెందర్ గౌడ్, మాజీ సర్పంచ్ సయ్యద్ మియా ఉపసర్పంచ్ పగిళ్ల లాలయ్య,జాల యాదయ్య, జాల పెద్ద సత్తయ్య, జిల్లా,మండల నాయకులు,కమతం జగదీశ్వర్ రెడ్డి,మేడి వెంకన్న,చనమల్ల యాదవ రెడ్డి,తగుళ్ల యాదయ్య,బల్గూరి శంకర్ గౌడ్, బల్గూరి నగేష్,స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు,అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేగుర్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు..

**అయ్యప్ప కాలనీ గణేష్ మండల్ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు**



**నందిగామ 28 ఆగస్టు ( పద్మక్రాంతి ప్రతినిధి):**

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో అయ్యప్ప కాలనీ గణేష్ మండల్ ఆధ్వర్యంలో వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణనాథునికి అర్చకులు శివానందం నేతృత్వంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన మండపంలో గణనాథునికి మొదటి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆ గణనాథుని చల్లని దీవెనలు గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బంటారం చంద్రమౌళి గౌడ్, మరికల్ రమేష్, నల్లగాపు మల్లేష్, బంటారం బాలరాజ్ గౌడ్, బంటారం శివకుమార్ గౌడ్, బి ప్రదీప్ గౌడ్, ఎం శివ ప్రసాద్ గౌడ్, బి శ్రీకాంత్ గౌడ్, సుమన్, సాయి, కార్తీక్, బంటారం నిశ్వంత్ గౌడ్, మణికంఠ, రుద్రాంచి గౌడ్, అద్విత్ గౌడ్, అయ్యప్ప కాలనీ సభ్యులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# మెదక్ వరద బాధితుల సహాయక చర్యల ను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి.



**పద్మక్రాంతి, ఆగస్టు 28, (మెదక్ జిల్లా ప్రతినిధి):**

జిల్లాలో భారీ వర్షాలు వరదల కారణంగా ప్రజలకు అందుతున్న సహాయ సహకారాలపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. గురువారం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి ప్రత్యేక చాపర్ ద్వారా చేరుకొని పరిశీలించారు. ఈ పరిశీలనలో పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి, మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, వివిధ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వరద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే.

**భారీ వర్షాలకు మెదక్ అతలాకుతలం :** వరదలకు రాక పోకలకు తీవ్ర అంతరాయం, వరదల్లో చిక్కుకున్న ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, తక్షణమే వివిధ వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకుని, పరిస్థితిని పర్యవేక్షించారు. వరదల్లో చిక్కున్న వారిని సురక్షితంగా బయటకు తెచ్చేందుకు ఏర్పాట్లు చేసి వారిని కాపాడారు. ముఖ్యమంత్రి కార్యాలయం, సిఎస్ డిజాస్టర్ మే-నేజ్‌మెంట్ టీమ్‌లతో నిరంతరం సమన్వయం చేస్తూ, చిక్కుకున్న ప్రజలను రక్షించేందుకు ప్రయత్నం చేశారు. ప్రస్తుతం అన్ని రహదారులు





వరదలతో మూసుకుపోయినా, కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే రోహిత్ పరిస్థితిని పర్యవేక్షిస్తూ, ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందిస్తున్నామని ఎమ్మెల్యే రోహిత్ తెలిపారు.

## వరద బాధితులను ఆదుకుంటాం:

**– జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి,**



భారీ వర్షాలు, వరదల కారణంగా జిల్లా యంత్రాంగంతో మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,..వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని వరద సహాయక చర్యలపై ఇప్పటికే కోటి రూపాయలు మంజూరు చేశామని, అత్యధిక నిధుల మంజూరుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ప్రత్యేక అధికారి డాక్టర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఇతర శాఖల జిల్లా అధికారులతో మెదక్ జిల్లా భారీ వర్షాలు వరదలు సహాయక చర్యలపై సమీక్షించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒరిస్సాలో ఏర్పడిన ఉపరితల ద్రోని వలన మెదక్ జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్నాయన్నారు. 40 సంవత్సరాలలో మెదక్ జిల్లాలో ఇంత మేరకు అత్యధిక భారీ వర్షపాతం చూడలేదన్నారు. పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు జిల్లా యంత్రాంగం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ సమావేశంలోజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతి విపత్కర పరిస్థితిలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి జిల్లా పాలన యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నారు. మెదక్ జిల్లా భారీ వర్షాలు వరద ఉధృతిపై హవేలి ఘనపూర్ మండలం జలదిగ్బంధంలో చిక్కుకుందని అత్యధికంగా 300 మిల్లీమీటర్లు మీటర్స్ వర్షపాతం నమోదయిందని తెలిపారు. పాపన్నపేట నిజాంపేట్ శంకరంపేట్, రామాయంపేట మండలాల్లో 200 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదయింది అన్నారు. ఎస్డిఆర్ఎఫ్



03 బృందాల సిద్ధంగా ఉన్నాయని, 40 మంది ఆర్మీ బెటాలియన్ రంగాల్లో ఉ ందన్నారు, రామాయంపేటలో వరద ఉధృతి వలన మిషన్ భగీరథ పైప్లైన్ డ్యామేజ్ అవ్వడం జరిగిందని వెంటనే పునరుద్ధరించడం జరిగిందన్నారు.





పంచాయతీరాజ్ , రోడ్ల భవనాల శాఖ,ఇరిగేషన్ వరద నష్టాలను శాఖలు. తాత్కాలిక మరమ్మత్తులపై దృష్టి సారించారని, వరద ఉధృతి తగ్గిన వెంటనే . శాశ్వత మరమ్మత్తులపై చర్యలు చేపడతామన్నారు. ఆర్డీవోలుమండల ప్రత్యేక అధికారులు, పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలు నిమగ్నమై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**వరద బాధిత ప్రాంతాలను పర్యటించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ, జిల్లాలోని రామాయంపేటలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన, వరద బాధితులతో మాట్లాడి లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సహాయక చర్యలను చేపట్టాలని ఆదేశించారు.

# ఆలస్యంగా విధులకు ఉద్యోగులు

- **చర్యలు తప్పవని హెచ్చరించిన మంత్రి తుమ్మల**

**హైదరాబాద్,ఆగస్టు 28(పద్మక్రాంతి):**

ఉద్యోగలు తరచూ ఆలస్యంగా విధులకు రావడంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో తన మంత్రిత్వ శాఖ పరిధిలోని శాఖలు మరియు కార్పోరేషన్ల ఉద్యోగుల హాజరుపై మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఉదయం 10.40 వరకు కూడా తమ విధులకు హాజరుకాక పోవడంపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరుకాని ఉద్యోగుల నుండి వివరణ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి ఉద్యోగులంతా ఉదయం 10.30 గంటలకు వరకు విధులకు హాజరుకావాలని, హాజరుకాని ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉద్యోగులంతా రైతులకు అందుబాటులో ఉండేవిధంగా పనిచేయాలని, రైతులకు కావాల్సిన టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని, పంటలు తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. యూరియా పరిస్థితులపై



సమీక్ష నిర్వహించిన మంత్రి.. రాష్ట్రానికి వస్తున్న యూరియాను డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాల వారిగా కేటాయించాలని, అలాగే నిన్న జిల్లాలలో కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టం వివరాలు త్వరగా సేకరించాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపిని ఆదేశించారు.

# చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలి

## వరదనష్ట బాధజతులకు తోణ సాయం అందించాలి

## పునరావాస బాధితులను పరామర్శించిన ఎంపి రఘునందన్

**మెదక్,ఆగస్ట్28(పద్మక్రాంతి):**

వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. వరదల్లో నష్టపోయిన వారిని కూడా ఆదుకోవాలన్నారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు తోణం చేపట్టాలన్నారు. మెదక్‌లోని జీకేఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు-చేసిన పునరావాస కేంద్రంలో వరద బాధితులను పరామర్శించిన అనంతరం



ఆయన మీడియాతో మాట్లాడారు. పోచారంలో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. వారిలో ఒకరి మృతదేహం లభ్యమైంది.. మరొకరి కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు గాలిస్తున్నాయి. మెదక్‌జిల్లాలో పునరుద్ధరణ పనుల కోసం జిల్లా ఇన్‌ఛార్జి



మంత్రి వివేక్ రూ. కోటి వరద సాయం ప్రకటించారు. మెదక్ పట్టణంలోని పిల్లికొట్టాల సబ్‌స్టేషన్ పూర్తిగా నీట మునిగింది. ఆ ఒక్క సబ్ స్టేషన్ పునరుద్ధరించాలంటేనే రూ.3 కోట్లు- ఖర్చవుతాయి. రహదారులు కొట్టుకుపోయాయి, అనేక మంది ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులయ్యారు. లోతట్టు ప్రాంతాలన్నీ ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. విపత్తు సాయం పెంచాలని, మృతుల కుటుంబాలకు రూ.50లక్షల చొప్పున పరిహారం, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం హెలికాప్టర్ పంపడంలో ఆలస్యం కావడం వల్లే ఆ ఇద్దరు చనిపోయారని గ్రామ-స్థులు బాధపడుతున్నారు. రామాయంపేట-సిద్దిపేట మధ్య జాతీయ రహదారిలో నందిగామ వద్ద పాత బ్రిడ్జినే జాతీయ రహదారికి అనుసంధానించడం వల్ల అది దెబ్బతిని రాకపోకలకు ఆటంకమేర్పడింది. పాత బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మించాలని రఘునందన్‌రావు డిమాండ్ చేశారు.





# గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి.





**గుర్రంపోడు:ఆగస్టు 28(పద్మక్రాంతి ప్రతినిధి)**

గుర్రంపోడు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మండల ప్రెస్ క్లబ్ ను గురువారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న పాత్రికేయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్,ఎస్ఐ మధు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్,నాయకులు కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి, చనమల్ల జగదీశ్వర్ రెడ్డి యాదవ రెడ్డి, జాల చిన్న సత్తయ్య యాదవ్,తగుళ్ల యాదయ్య,మాజీ సర్పంచ్ సయ్యద్ మియా,ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య,నాగార్జునసాగర్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమతం జగదీశ్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న,యాదగిరి రెడ్డి,మండల ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కొట్నాక భీం రావు 23వ వర్ధంతి.

- **ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీని ఆహ్వానించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే.**





**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 28, (పద్మక్రాంతి ప్రతినిధి):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి గిరిజన శాఖ మంత్రి, కీర్తిశేషులు కొట్నాక భీం రావు 23వ వర్ధంతి కార్యక్రమం ఈ నెల 29న ఉదయం 11 గంటలకు కొట్నాక భీం రావు పిల్లల పార్క్ లో జరగనుంది.
ఈ వర్ధంతి సందర్బంగా, జరిగే జెండా పూజ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మర్సకోల సరస్వతి కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే ని, జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ని ఆహ్వానించారు. అనంతరం వర్ధంతి సమావేశ ఏర్పాట్లను ఎమ్మెల్యే కోవ లక్ష్మి , బిఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి చిల్డ్రన్స్ పార్క్ లోని కొట్నాక భీం రావు విగ్రహం వద్ద సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కొట్నాక భీం రావు కు నివాళులు అర్పించాల్సిందిగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి కోరారు.

# వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ జానకి.



**పద్మక్రాంతి, ఆగస్టు 28, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:**

వినాయక చవితి సందర్భంగా జిల్లా ఎస్పీ. డి. జానకి, ఐపీఎస్ గురువారం నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన చెరువులను పరిశీలించారు.
ఈ సందర్భంగా హన్వాడ మండలం చిన్నదర్ పల్లి చెరువు, మహబూబ్‌నగర్ రూరల్ పరిధిలోని పాలకొండ చెరువు, మయూరి పార్క్ ముందు గంగుసాయి చెరువు వద్ద భద్రతా ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎస్పీ ముఖ్యంగా విగ్రహాల తరలింపు మార్గాలు, ట్రాఫిక్ నియంత్రణ, చెరువుల వద్ద లైటింగ్, బారికేడింగ్, రెస్క్యూ బృందాల ఏర్పాటు వంటి అంశాలను ప్రత్యేకంగా సమీక్షించారు. ఈపరిశీలనలో మహబూబ్‌నగర్ డీస్పీ వెంకటేశ్వర్లు, హన్వాడ ఎస్ఐ వెంకటేశ్, రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్ తోపాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల్ సాయిరాం కాలనీలో లో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

- **విశేష పూజలు నిర్వహిస్తున్న కాలనీ వాసులు**



**ఉప్పల్,ఆగస్టు28,పద్మక్రాంతి:**

ఉప్పల్ డివిజన్ పరిధిలోని సాయిరాం కాలనీలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మల రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు,కేమిడి శ్రీనివాస్,సిహెచ్ వెంకట్ రెడ్డి,కుంట్ల శ్రీను,శివ కుమార్ రెడ్డి, శ్రీను,, సుశాంత్ రెడ్డి సాయి,వసంత్, అనిల్ రెడ్డి, లికిత్ రెడ్డి కాలనీవాసులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## ఎన్ఐఎన్ కాలనీలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

- విశేష పూజలు నిర్వహిస్తున్న ఎన్ ఐ ఎన్ కాలనీ వాసులు



మేడిపల్లి,ఆగస్టు 28,పద్మక్రాంతి:

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్ ఐ ఎన్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో కాలనీవాసులు పూజలు నిర్వహిస్తున్నారు రెండో రోజు పూజా కార్యక్రమాలను కాలనీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ గౌడ్ దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసిన ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ.



పద్మక్రాంతి, ఆగస్టు 28, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా:

అచ్చంపేట నియోజకవర్గంలో 220/33 కేవీ సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులు, పనులు మొదలైన అభివృద్ధి పనులకు అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు కల్వర్టు, హై లెవెల్ బ్రిడ్జి లు ఏర్పాటు చేయుటకు అనుమతి, నిధులు మంజూరు ఇవ్వాలన్నారు. వెంటనే స్పందించిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అచ్చంపేట నియోజకవర్గానికి 220/33 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుకు త్వరలోనే పరిపాలన అనుమతులు ఇచ్చి శంకుస్థాపన చేద్దామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

## గణనాథుడికి ఘనమైన పూజలు

- 5వ డివిజన్ పరిధిలోని గణనాథులను దర్శించుకున్న సింగిరెడ్డి పద్మారెడ్డి





మేడిపల్లి,ఆగస్టు 28,పద్మక్రాంతి:

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బోడుప్పల్ 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగరెడ్డి పద్మారెడ్డి బుద్ధ నగర్ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్,బుద్ధ నగర్ రోడ్ నెంబర్ 03 శివాజీ యూత్ అసోసియేషన్,భీమ్ రెడ్డి నగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్,వెస్ట్ బీమ్ రెడ్డి నగర్ కల్చర్ సొసైటీ,ఐ ఐ సి టి కాలనీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సతీష్ తిరుపతి రెడ్డి,ఆయా కాలనీల అసోసియేషన్ సభ్యులు యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## వర్ష నష్టాలపై ప్రాథమిక అంచనా వేయండి

- నష్టాలపై నివేదికలు వెంటనే అందచుయండి
- సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ సూచన

హైదరాబాద్,ఆగస్ట్28(పద్మక్రాంతి):

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు సంబంధిత శాఖల కార్యదర్శులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవలన జరిగిన నష్టాలపై వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు రాహుల్ బొజ్జ, రఘునందన్ రావు, శ్రీధర్ , పోలీస్ శాఖ ఉప మరియు అడిషనల్ డీజీ మహేష్ భగవత్ తదితర ఉన్నతాధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రధానంగా నిర్మల్, కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల జిల్లాలు అధికంగా నష్టాన్ని చవి చూశాయని, వీటితో పాటు-ఇతర జిల్లాల్లో కూడా గణనీయమైన నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ నష్టాలకు సంబంధించి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. ఈ ప్రాథమిక నివేదికలతో పాటు- జరిగిన నష్టాలను తెలియచేసే ఫోటోలు,వీడియో క్లిప్పింగులు, పత్రిక క్లిప్పింగులు కూడా జతపర్చాలని సి.ఎస్ పేర్కొన్నారు. వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత జిల్లా కలెక్టర్లు నష్టాలపై పంపిన ఈ ప్రాథమిక నివేదికలను సంకలనం చేయాలని విపత్తుల నిర్వహణ శాఖ కు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని రామకృష్ణారావు ఆదేశించారు. వర్షాలు మరికొన్ని రోజులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తతతో ఉండాలని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటు-ంబాలకు నిబంధనలను అనుసరించి ఎక్స్ గ్రేషియా ను అందచేయాలని అన్నారు.

గౌరవ ముఖ్యమంత్రివర్యులు పూర్తి స్థాయిలో సమీక్షించనున్నందున సంబంధిత శాఖలన్ని వివరాలతో, తీసుకున్న చర్యల నివేదికలతో సిద్ధంగా ఉండాలని కోరారు.

## తీరు మారని రాఘవేంద్ర హోటల్ నిర్వాహకం..



### హోటల్ లో మళ్ళీ బొద్దింక

షాద్ నగర్, 28 ఆగస్టు ( పద్మక్రాంతి ప్రతినిధి):

షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని రాఘవేంద్ర ఉడిపి హోటల్ మరోసారి వివాదాస్పదమైంది. గతంలో ఈ హోటల్ ఆహారంలో బొద్దింకలు కనిపించడం సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అప్పట్లో అధికారులు తాత్కాలిక చర్యలతో సరిపెట్టినప్పటికీ, నిర్వాహకులు తమ నిర్లక్ష్య వైఖరిని మార్చుకోకుండా మళ్లీ అదే ధోరణితో వ్యవహరిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు

తాజాగా, స్థానిక యువకుడు అశ్రఫ్ ఈ హోటల్ నుండి ఒక ప్లేట్ ఇడ్లీ, ఒక ప్లేట్ పూరీలను పార్సల్‌గా తీసుకెళ్లగా, వాటిలో బొద్దింకలు కనిపించడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యాడు. ఇప్పటికే ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న అశ్రఫ్, “డబ్బులు చెల్లించి రోగాలను కొనుక్కోవాలా ?” అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. గతంలో కూడా తమకు ఇలాగే వచ్చిందని, వచ్చి హోటల్ నిర్వాహకుడికి హెచ్చరించా, స్థానికుడే కదా అని సహజంగా వదిలేశాను. కానీ నేడు మళ్ళీ ఇదేవిధంగా రావడంతో నాలాగా విషపూరితమైన ఆహారాలతో అనారోగ్యాల పాలు కావద్దని సూచించారు. ఒకరిపై విమర్శలు నిందలు వేయడం తమ పని కాదని, వ్యాపారంలో సహజంగా తప్పులు జరుగుతాయి. కానీ వాటిని సరిదిద్దుకొని ముందుకు వెళుతుంటారు . మరికొందరు అదే నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుంటారు. అలాంటి వారే ఈ హోటల్ నిర్వాహకులని స్పష్టం చేశారు.




ఈ ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా-రు.ఆహార భద్రతా పాటించని నిర్వాహకులపై తక్షణమే పటిష్ట చర్యలు తీసుకోవాలని కోర-ంతున్నారు.ప్రజలు తినే ఆహారం విషతుల్యమైనా, ఆహార భద్రతా అధికారులు చూసి చూడనట్టు విహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.ఇటువంటి నిర్లక్ష్యం వల్లే నిర్వాహకులు నీచమైన ధోరణితో వ్యవహరిస్తున్నారు, అంటూ స్థానికులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయంపై హోటల్ నిర్వాకుడు సుధీర్ ను వివరణ కోరగా.... తమ హోటల్ లో ఎంతోమంది ఆహారం తింటున్నారని, వారికి ఎవ్వరికీ రాలేదు కానీ మీకే ఎందుకు వచ్చిందని నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్నారు. కావాలని కొందరు పని కట్టుకొని కుట్రలు పన్నుతున్నారని అంటున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్య భద్రత కోసం సంబంధిత అధికారులు వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిస్థితి మరింత ఆలస్యమైతే, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

## మిడ్జిల్ మండలంలో పీఏసిఎస్ ద్వారా యూరియా పంపిణీ.





### పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి.

పద్మక్రాంతి, ఆగస్టు 28, మిడ్జిల్:

మహబూబ్ నగర్ జిల్లాలో వ్యవసాయ పంటలను పండిస్తున్న ప్రతి రైతుకు యూరియా బస్తాలను అందజేస్తామని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం మిడ్జిల్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా యూరియా సరఫరాను కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. యూరియా స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అపోహలను నమ్మి రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. వర్షం తగ్గుముఖం పట్టడం వల్ల ఒకేసారి రైతులందరూ కార్యాలయానికి చేరుకున్నారని, యూరియా బస్తాలు దొరికే పరిస్థితి లేదంటూ అపోహలు నమ్మవద్దన్నారు. రానున్న రోజులలో యూరియా ర్యాక్ ల స్టాక్ సరఫరా ననుసరించి యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. పరిశీలన అనంతరం మిడ్జిల్ మండల కేంద్రంలో జడ్.పి. ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల ప్రహరీ లోపల ఆవరణలో చెత్త చెదారం చూసి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పా-ఠశాల ఆవరణలో చెత్తను వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. డైనింగ్ రూం పరిశీలించారు. డైనింగ్ రూంలో ఫర్నిచర్ ఉండడం చూసి వెంటనే తొలగించి డైనింగ్ రూంను ఉపయోగించుకోవాలని ఆదేశించారు. పాఠశాలలో అదనపు టాయిలెట్లు ఏర్పాటు ప్రతిపాదనలు పంపించాలని పరిశీలించి తగు చర్య తీసుకుంటామని తెలిపారు. మిడ్జిల్ మండలం వాడియాల స్టేజి సమీపంలో టి.ఆర్.ఆర్. పంక్షన్ హాల్ లో మండల విద్యావనరుల కేంద్రం ద్వారా ఏర్పాటు చేసిన మండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి మేళాను కలెక్టర్ సందర్శించారు.

మేళాలో మండలం లోని 28 పాఠశాలలు పాల్గొని ఉపాధ్యాయులు వివిధ సబ్జెక్ట్ లకు సంబంధించి టి.ఎల్.ఎం బోధనాభ్యాసన సామాగ్రి ప్రదర్శన ను తిలకించి అభినందించారు. ప్రతి పాఠశాలలో టి.ఎల్. ఎం ద్వారా విద్యార్థులకు అర్థం అయ్యే రీతి లో బోధన గావించాలని సూచించారు.

కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ గీతాంజలి, తహాశీల్దార్ పులి రాజు, మండల వ్యవసాయ అధికారి సిద్ధార్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సీఈవో బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విహెచ్ పిఎస్ 18వ ఆవిర్భావ దినోత్సవం

- వికలాంగుల పెన్షన్ 6వేలకి పెంచాలి
- సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్
- వికలాంగులకు చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సభను విజయవంతం చేద్దాం
- ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల అధ్యక్షుడు దాసరి సుధాకర్ మాదిగ



పద్మక్రాంతి ఆగస్టు 28 (చేవేళ్ల, ప్రతినిధి):

వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్ పిఎస్) ఆధ్వర్యంలో నవాబుపేట్ మండల కేంద్రంలో 18వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వికలాంగుల పెన్షన్ 6వేలకి పెంచాలని,సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ జరగనున్న వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల అధ్యక్షుడు దాసరి సుధాకర్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం నవాబుపేట్ మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల వద్దా వికలాంగుల హక్కుల పోరాట సమితి వికలాంగుల ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల అధ్యక్షుడు దాసరి సుధాకర్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజ-రయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వికలాంగుల హక్కుల కోసం వారు సమస్యల కోసం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో 2007 ఆగస్ట్ 28న ప్రారంబించరు వారి పెన్షన్లు పెంపు కోసం వికలాంగుల హక్కుల కోసం అనేక పోరాటాలు తెలుగు నేల మీద జరిపి అనేక విజయాలు సాధించారన్నారు. భవిష్యత్తులో వికలాంగుల సమస్యల, వారి హక్కుల కోసం, పద్మశ్రీ మందకృష్ణమాదిగ నాయకత్వంలో వారికీ ఎప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు 6వేలు పెన్షన్, వృద్ధులకు వితంతువులకు 4వేల పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి 20నెలలు గడుస్తున్నా ఇంకా పెంచలేదని అన్నారు. వారి పెన్షన్లు వెంటనే పెంచాలనీ డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ (పరేడ్ గ్రౌండ్) వికలాంగుల మహా గర్జన సభను నిర్వహించినున్నారన్నారు. ఈ సభకు వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం నుంచి అధిక సంఖ్యలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు చేయూత పెన్షన్ దారుల భారీ ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాల్, జాకిర్, మోదీన్, శ్రీనివాస్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక




# ఘాటి ప్రమోషన్లలో కనిపించని అనుష్క

పాన్-ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో 'ఘాటి' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా సెప్టెంబర్ 5న థియేటర్లలో రిలీజ్‌కి సిద్ధమవుతోంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో యాక్షన్ క్రైమ్ డ్రామా, గంజాయి మాఫియా నేపథ్యంలో రూపొందుతున్న ఈ మూవీలో అనుష్క ఓ శక్తివంతమైన గిరిజన మహిళ గా కనిపించనుంది. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్‌లో అనుష్క అదిరిపోయే గెటప్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫ్యాన్స్‌లో ఫుల్ హైప్ నెలకొంది. అయితే ఈ మధ్య కాలంలో సినిమా తో పాటు- ప్రమెషన్స్ విషయంలో కూడా ప్రతి ఒక్క మూవీ టీం చాలా కష్టపడుతున్నారు. కానీ, 'ఘాటి' ప్రమోషన్స్‌లో అనుష్క కనిపించకపోవడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. అయితే..ఈ విషయంపై నిర్మాత స్పష్టత ఇచ్చారు.. అనుష్క ప్రమోషన్స్‌లో పాల్గొనబోనని షూటింగ్‌కు ముందే స్పష్టంగా తెలిపింది. ఆ మేరకు ఒప్పందం కూడా కుదిరిందని తెలిపారు. దీంతో ఆమె ఎందుకు ప్రమోషన్స్‌కు దూరంగా ఉన్నది? అనే ప్రశ్న పై టాలీవుడ్ వర్గాల్లో రూమర్లు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత కారణాలా, లేదా ఇతర సినిమాల కమిట్‌మెంట్స్ కారణమా అన్నది తెలిడం లేదు. ప్రీరిలీజ్ ఈవెంట్‌కు అయినా అనుష్క హాజరేయేనా? అనే అంశం ఫ్యాన్స్‌లో చర్చ-నీయాంశంగా మారింది. అంటే దీని బట్టి సినిమా షూటింగ్ వరకు మాత్రమే అనుష్క కమిటైనట్లు-, ప్రమోషన్, సక్సెస్ మీట్‌లకు హాజరు కారని స్పష్టంగా తెలుస్తోంది. కానీ అనుష్క హాజరు కాలేకపోయినా, ఘాటి టీమ్ దేశవ్యాప్తంగా ప్రమోషన్లకు  సిద్దంగా ఉంది.

# మిరాయ్ ట్రైలర్ విడుదల




యువ నటుడు తేజ సజ్జా ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'మిరాయ్'.మంచు మనోజ్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఇది రానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. 2 నిమిషాల 58 సెకన్లు ఉన్న ఈ వీడియోలో సినిమాలో వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌లు ఏ స్థాయిలో ఉండనున్నాయో చూపారు. డ్రాగన్‌తో హీరో పోరాటం, 'దునియాలో ఏదీ నీది కాదు..' అంటూ వచ్చే డైలాగులు ఆకట్టుకుంటున్నాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా విడుదల కానుంది. టాలీవుడ్  ప్రేక్షకులు ఎంతో ఆత్ర-ంతగా ఎదురు చూస్తున్నా చిత్రాలో 'మిరాయ్' ఇకటి.  తేజ సజ్జా హీరోగా, కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైప ప్రతి ఒక్క అప్‌డేట్ లో యాక్షన్ సన్నివేశాలను మరొక స్థాయికి తీసుకెళ్లగా.. తాజాగా ఈ సినిమా -ట్రైలర్ విడుదల చేశారు. కాగా ఈ -ట్రైలర్ మంచి ప్రామిసింగ్‌గా ఉందని చెప్పాలి. ముఖ్యమైన ఓ 9 శక్తివంతమైన గ్రంథాలు.. వాటి కోసం వెతికే విలన్, వాటిని అతనికి చిక్కకుండా చేసేందుకు పోరాటం చేసే హీరో ఈ మధ్యలో సాలిడ్ యాక్షన్, అడ్వెంచర్ ఎలిమెంట్స్ ఊహించని లెవెల్లో ఉన్నాయి. మొత్తనికి సెపరేట్ ప్రపంచాన్ని చూపిస్తూ మేకర్స్ ఇంప్రెస్ చేశారు. కాగా ఈ కార్యక్రమంలో తేజ సజ్జా మాట్లాడుతూ.. 'నేను పాన్ ఇండియా హీరో కావాలనుకోవడం లేదు. ఎందుకంటే మన తెలుగు ప్రేక్షకుల కోసం మాత్రమే నటిస్తున్నాను. మీ అందరి మెప్పు కోసం వర్క్ చేస్తున్నాను. నా సినిమా మిగతా వారికి నచ్చితే అది బోనస్ మాత్రమే. నేను ఎల్లప్పుడూ మీ దగ్గరే ఉంటాను, మీ కోసం ప్రెస్ మీట్స్ నిర్వహిస్తాను. ఈ సినిమాలో మంచు మనోజ్ కనిపించిన ప్రతిసారీ ఆడియన్స్‌కు గూస్ బంప్స్ వస్తాయి' అని తెలిపారు. అలా తేజ తన అభిమానుల పట్ల ఉన్న ప్రత్యేక అభిమానాన్ని, వారి కోసం చేస్తున్న కృషిని స్పష్టంగా వ్యక్తం చేశారు. ఆయన చెప్పినట్లు-, ఈ సినిమా పూర్తిగా తెలుగు ప్రేక్షకుల కోసం కట్టు-బడి రూపొందించబడింది. ఈ ప్రాజెక్ట్‌లోని ప్రతి సన్నివేశం ప్రేక్షకులకు కొత్త అనుభవాన్ని ఇవ్వనుందని అర్థం అవుతుంది.




# 98వ ఆస్కార్ ఎంట్రీ సాధించిన పాపా బుకా

కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు పా. రంజిత్ సహ నిర్మాతగా వ్యవహరించిన 'పాపా బుకా' 98వ ఆస్కార్ పురస్కారాల పోటీకి ఎంట్రీ సాధించింది. పపువా న్యూ గినీ దేశం నుంచి అర్హత పొందిన తొలి సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో ఇది పోటీ- పడనుంది. పపువా న్యూ గినీకి చెందిన నోయెలెన్ తౌలాతో కలిసి పా. రంజిత్ , అక్షయ్ కుమార్ పరిజా, ప్రకాశ్ బరే సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది. మూడు జాతీయ అవార్డులు అందుకున్న మలయాళ దర్శకుడు బిజుకుమార్ దమోదరన్ తెరకెక్కించడం విశేషం. తమ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్లు పూర్తికాబోతున్న సందర్భంగా నోయెలెన్.. భారతీ-యులతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. పా.రంజిత్ సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. తమ నిర్మాణ సంస్థ నీలం ప్రొడక్షన్స్ గర్వించదగ్గ క్షణమని పేర్కొన్నారు. 'పాపా బుకా' కథను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన వారితో కలిసి పని చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నా నన్నారు. పపువా న్యూ గినీ సినిమాకు ఇది ఒక చరిత్రాత్మక క్షణం. 'పాపా బుకా'.. మన కథలు, మన సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. అకాడమీ అవార్డుల వేదిక ద్వారా ప్రపంచానికి ఈ చిత్రాన్ని అందించనున్నందుకు ఆనందంగా ఉందని పపువా న్యూ గినీ ఆస్కార్ సెలక్షన్ కమిటీ- ఛైర్మన్ డాన్ నైల్స్ పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో.. పీఎన్‌జీలో పోరాడిన భారతీయ సైనికుల గురించి చాటి చెప్పే చిత్రమిది. పీఎన్‌జీ దేశస్థుడుతో కలిసి భారతీయ నటు-లు రీతాభరి చక్రవర్తి, ప్రకాశ్ బరే తదితరులు నటించారు. ఈ సినిమా సెప్టెంబరు 19న విడుదల కానుంది.

# బాహుబలి ది ఎపిక్

ప్రభాస్, తమన్నాల రోమాన్స్ కట్

రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కి. తెలుగు సినిమా ఖ్యాతిని పెంచిన 'బాహుబలి' మరోసారి వండర్స్ సృష్టించడానికి ఒకేచిత్రంగా విడుదలవుతోంది. ఈ చిత్రం విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మరోసారి ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నట్లు టీమ్ ప్రకటించింది. రెండు భాగాలుగా వచ్చిన సినిమాలను 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే భాగంలో తీసుకురానున్నారు. అయితే అందులోని ఏ సన్నివేశాలను కట్ చేస్తారా? అని అందరిలో ఆసక్తి నెలకొంది. తాజాగా ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దర్శకధీరుడు ఈ సినిమాకు సంబంధించిన కొన్ని విషయాలను పంచుకున్నారు.

బాహుబలి: ది ఎపిక్' రిలీజ్ విషయంలో అన్నిటికంటే కష్టమైన పని ఎడిటింగ్ అన్నరు. రెండూ కలిపి దాదాపు 5 గంటల 27 నిమిషాల రన్-టైమ్ ఉన్నాయి. వీటిని కట్ చేసి ఒక భాగంగా విడుదల చేయాలి. ఏ సన్నివేశాలను ఉంచాలి? వేటిని తీసేయాలి? అనే విషయంపై మేం తీవ్రంగా చర్చించుకుంటున్నట్లు వెల్లించారు. 'బాహుబలి'లోని ప్రతి సన్నివేశం, పాట నాకు విలువైనదే. దేన్ని తీసేయాలో అర్థం కాలేదు. నిడివి తగ్గించాలంటే కొన్ని కట్ చేయక తప్పదు. అందుకే పాట, కొన్ని సన్నివేశాలను తొలగించాలని నిర్ణయించాం. 'కన్నా నిదురించరా' పాటను కట్ చేశాం. అలాగే, ప్రభాస్-తమన్నా మధ్య సాగే కొన్ని రొమాంటిక్ సన్నివేశాలను కూడా తొలగించాలని నిర్ణయించుకున్నాం. 'బాహుబలి: ది ఎపిక్'తో ప్రేక్షకులకు కొత్త అనుభవాన్ని ఇవ్వాలనుకుంటున్నా అని రాజమౌళి తెలిపారు. అక్టోబర్ 31న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ విడుదల కానుంది. దీని నిడివి విషయంలో ఎన్నోవార్తలు వస్తున్నప్పటికీ చిత్రబృందం మాత్రం ఇప్పటి వరకూ అధికారికంగా స్పందించలేదు. ఎన్ని గంటలు ఉంటుందనే విషయం రాజమౌళికి తప్ప మరెవ్వరికీ తెలియదని నటు-డు రానా తెలిపారు. తాజాగా విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.







# ఓజి సువ్వి..సువ్వి పాట విడుదల

పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న సినిమా 'ఓజీ'. పవన్ సరసన ప్రియాంకా మోహన్ నటిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. వినాయక చవితి సందర్భంగా తాజాగా ఈ సినిమా నుంచి 'సువ్వి.. సువ్వి' పాటను చిత్రబృందం విడుదల చేసింది. 'ఉండిపో ఇలాగా.. తోడుగా.. నా మూడు ముళ్లలాగా' అంటూ సాగే లిరిక్స్ కల్యాణ్ చక్రవర్తి రాయగా.. శ్రుతి రంజనీ ఆలపించారు.

# రామ్‌చరణ్ పెద్దిలో వేయిమంది డ్యాన్సర్లతో షూట్

రామ్‌చరణ్ 'పెద్ది'  సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. వినాయక చవితి వేళ కూడా చిత్ర బృందం షూట్‌లో పాల్గొంది. మైసూరులో మొదలైన తాజా షెడ్యూల్‌లో బుధవారం ఓ మాస్ సాంగ్‌ను చిత్రీకరించారు. జానీ మాస్టర్ ఆధ్వర్యంలో రామ్‌చరణ్‌తోపాటు- 1000 మందికిపైగా డ్యాన్సర్లతో సాంగ్ షూట్ చేపట్టారు. సెట్స్ నుంచే చిత్ర బృందం ప్రేక్షకులకు పండగ శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు వీడియో విడుదల చేసింది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా మూవీ ఇది. కొన్ని రోజుల క్రితం రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక షెడ్యూల్ షూటింగ్ పూర్తిచేసుకున్న సంగతి తెలిసిందే. 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్. కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటు-డు దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. హీరో- డైరెక్టర్, హీరో- హీరోయిన్ కాంబినేషన్లతోపాటు- ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఓ షాట్  మరిన్ని అంచనాలు పెంచింది. వచ్చే ఏడాది మార్చి 27న సినిమా విడుదల




Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.